# ఎల్లో సింగం
YELLOW SINGAM
డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి
సంపుటి: 1 | సంచిక: 329 | పేజీలు 16 | వెల 4/- | గురువారం 13 నవంబర్ 2025


## 2029 నాటికి..
# ప్రతి పేదవాడికి సొంతిల్లు

***ఉగాది నాటికి 5.90 లక్షల గృహప్రవేశాలు - పేదల కలలకు చిరునామా సీఎం చంద్రబాబు***



- 3 లక్షల గృహప్రవేశాలు వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం
- డిసెంబర్ 1 నాటికి ఇల్లు లేని పేదల గుర్తింపు పూర్తి ఆదేశం
- 17 నెలల్లో 3 లక్షల ఇళ్లు పూర్తి చేసిన ప్రభుత్వం
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, పీవీటీజీలకు ప్రత్యేక ఆర్థిక సహాయం
- పేదల కలలకు కూటమి ప్రభుత్వం బలం!
- ఇల్లంటే గౌరవం.. ఆ గౌరవం ప్రతి పేదకు!
- కులం కాదు.. మంచి చూడండి : సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వ అవినీతిపై సీఎం ఘాటైన వ్యాఖ్యలు
- దేవగుడిపల్లిలో లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్న సీఎం
- అన్నమయ్య జిల్లా, దేవగుడిపల్లె ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి పేదవాడికి సొంతిల్లు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అన్నమయ్య జిల్లా దేవగుడిపల్లె ప్రజావేదిక సభలో లబ్ధిదారులకు తాళాలు అందజేసిన సీఎం, రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల గృహప్రవేశాలను వర్చువల్‌గా ప్రారంభించారు. "ఇల్లంటే గౌరవం, భద్రత, భరోసా.. ఆ గౌరవం ప్రతి పేదకూ అందించడమే మా కర్తవ్యం" అని పేర్కొన్నారు. వచ్చే ఉగాది నాటికి మరో 5.90 లక్షల గృహప్రవేశాలు జరిపేందుకు సిద్ధమవుతున్నామని తెలిపారు. ముస్లింలకు అదనంగా రూ.50 వేలు మంజూరు చేస్తూ, అన్ని వర్గాల పేదలకు న్యాయం చేయడమే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. "కులం, మతం, ప్రాంతం కాదు.. మంచిని చూసి ఆశీర్వదించండి" అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు.

### పార్టనర్ షిప్ సమ్మిట్‌కు ముందే
## విశాఖలో ఐటి కంపెనీల జాతర!

- 4 ఐటి కంపెనీలకు మంత్రి లోకేష్ చేతులమీదుగా భూమిపూజ
- రహేజా గ్రూప్ ఐటి స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్టుకూ శ్రీకారం
- వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేష్

## ఏపీలో ట్రిలియన్ డాలర్ల పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం

- గత 16 నెలల్లో ఏపీకి 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి
- ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ ఏకైక అజెండా
- ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో ముందుకు వెళ్తున్నాం
- సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌పై ఢిల్లీలో విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్

## నాయుడు + మోడీ = నమో

- ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కారు పరుగులు
- మా ముఖ్యమంత్రికి కొత్తనగరాలు నిర్మించిన చరిత్ర ఉంది
- ఆ అనుభవంతోనే అద్భుతమైన అమరావతి నిర్మాణం చేపట్టారు
- భారీ పెట్టుబడుల ఆకర్షణలో చరిత్ర సృష్టిస్తున్నాం
- యుఎస్ - ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో మంత్రి లోకేష్



## ఏపీలో టిల్మాన్ గ్లోబల్ రూ.15,000 కోట్ల పెట్టుబడులు

- యుఎస్-ఇండియా సమ్మిట్‌లో ఒప్పందం సంతకం
- గ్లోబల్ డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ ఏపీకి!
- మంత్రి లోకేష్ సమక్షంలో అవగాహన పత్రాలు పంచారు
- ఏపిలో కొత్త పరిశ్రమలు, కొత్త ఉద్యోగాలు

**న్యూఢిల్లీ, నవంబర్ 12(ఎల్లో సింగం):** న్యూయార్క్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ గ్లోబల్ డిజిటల్ ఇన్ ఫ్రాస్టక్చర్ సంస్థ టిల్మాన్ గ్లోబల్ హెూల్డింగ్స్ (టిజిహెచ్) ఆంధ్రప్రదేశ్‌లో రూ.15వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. న్యూఢిల్లీలో జరిగిన యుఎస్ – ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ సమ్మిట్ లో మంత్రి లోకేష్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సమ్మిట్ కొనసాగుతుండగానే టిల్మాన్ గ్లోబల్ హెూల్డింగ్ సంస్థ ఎపిలో రూ.15వేలకోట్లు పెట్టుబడి పెట్టనుందని సంధానకర్తగా వ్యవహరిస్తున్న ఎడోబ్ చైర్మన్ శంతను నారాయణ్ ప్రకటించారు. వెనువెంటనే డిజిహెచ్ చైర్మన్ చైర్మన్ అండ్ సిఇఓ సంజీవ్ అహూజా మంత్రి లోకేష్ సమక్షంలో అవగాహన ఒప్పంద పత్రాలను ఎపి ప్రభుత్వ ప్రతినిధులతో పంచుకున్నారు.






# 2029 నాటికి..

# ప్రతి పేదవాడికి సొంతిల్లు

## ఉగాది నాటికి 5.90 లక్షల గృహప్రవేశాలు.. పేదల కలలకు చిరునామా సీఎం చంద్రబాబు

- 3 లక్షల గృహప్రవేశాలు వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం
- డిసెంబర్ 1 నాటికి ఇల్లు లేని పేదల గుర్తింపు పూర్తి ఆదేశం
- 17 నెలల్లో 3 లక్షల ఇళ్లు పూర్తి చేసిన ప్రభుత్వం: పీఎంఏవై ఘనత
- ముస్లింలకు అదనంగా రూ.50,000 సాయం
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, పీవీటీజీలకు ప్రత్యేక ఆర్థిక సహాయం
- పేదల కలలకు కూటమి ప్రభుత్వం బలం!
- ఇల్లంటే గౌరవం.. ఆ గౌరవం ప్రతి పేదకు!
- కులం కాదు.. మంచి చూడండి : సీఎం
- గత ప్రభుత్వ అవినీతిపై సీఎం ఘాటైన వ్యాఖ్యలు
- తాగునీరు, విద్యుత్, ఇంటర్నెట్‌తో పూర్తి సౌకర్యాలు కలిగిన ఇళ్లు
- పేదలకు న్యాయం.. కూటమి ప్రభుత్వ పథకాల దిశలో వేగం
- దేవగుడిపల్లిలో లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్న సీఎం
- అన్నమయ్య జిల్లా, దేవగుడిపల్లె ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు



**రాయచోటి, నవంబర్ 12(ఎల్లో సింగం):** 2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వచ్చే ఉగాది రోజున మరో 5.90 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తామని ప్రకటించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో బుధవారం జరిగిన సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్లను దేవగుడిపల్లె సభా ప్రాంగణం నుంచే వర్చువల్ గా ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి స్వయంగా ఇంటి తాళాలు అందజేశారు. సొంత స్థలాలున్న పలువురికి ఇళ్లు నిర్మించుకునేందుకు అనుమతి పత్రాలు అందజేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ... “మంగళవారం నాడు కనిగిరిలో ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభించాం. ఆ మరుసటి రోజే పేదలకు ఇళ్లు ఇవ్వడం ఆనందంగా ఉంది. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. ఇల్లంటే కేవలం నాలుగు గోడలు కాదు... ఒక కుటుంబానికి గౌరవం, సంతోషం, భద్రత, భరోసా. 1984లో ఎన్టీఆర్ దేశంలోనే మొదటిసారిగా పక్కా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించడంతో అడుగడుగునా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయినా అధికారంలోకి వచ్చిన 17 నెలల్లో 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేశాం. పీఎంఏవై బీఎల్సీ కింద 2,28,034 ఇళ్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద 65,292 ఇళ్లు, పీఎంఏవై జన్మన్ కింద 6,866 ఇళ్లు మొత్తం కలిపి 3,00,192 ఇళ్లు నిర్మించాం.”అని సీఎం చంద్రబాబు తెలిపారు.

### గత ప్రభుత్వం పేదల సొంతింటి కలను కూల్చేసింది

‘2014-2019 మధ్య రూ.16 వేల కోట్ల వ్యయంతో 8 లక్షల ఇళ్లు పూర్తి చేశాం. గత ప్రభుత్వం పేదల సొంతింటి కలను చిదిమేసింది. 4.73 లక్షల ఇళ్లు రద్దు చేయడమే కాకుండా... 2.73 లక్షల మంది లబ్ధిదారులకు చెల్లించాల్సిన రూ.900 కోట్లు బకాయిలు పెట్టింది. ఆ బకాయిలను చెల్లించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. గత పాలకులు గృహ నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేశారు. నివాస యోగ్యం కాని చోట్ల పేదలకు స్థలాలు ఇచ్చారు... ఇళ్లు నిర్మించకుండా వదిలేశారు. ఇళ్ల స్థలాల స్కీం పేరుతో స్కాం చేశారు. చదును చేసే పేరుతో అవినీతికి పాల్పడ్డారు. చివరకు ఇసుకలోనూ కోట్లు దోచుకున్నారు. ఐదేళ్లలో కేంద్రం డబ్బులిచ్చినా రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా అభివృద్ధిని అడ్డుకున్నారు. ఇది పేదల ప్రభుత్వం. పేదలకు న్యాయం చేయడం కోసం అనునిత్యం పని చేస్తున్నాం. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం ఇచ్చే డబ్బే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇస్తోంది. పట్టణ ప్రాంతాల్లో రూ.2.50 లక్షలు, గ్రామీణ ప్రాంతంలో రూ.2 లక్షలు ఆర్థిక సాయం చేస్తోంది. దీనికి అదనంగా ఎస్సీ, బీసీలకు రూ.50,000, ఎస్టీలకు రూ.75,000, పీవీటీజీలకు రూ.1,00,000 చొప్పున ఇస్తున్నాం. ఇకపై ముస్లింలకు కూడా రూ. 50 వేలు అదనంగా అందజేస్తాం. దాదాపు 6 లక్షల మంది ఇళ్లు కట్టుకునే స్థోమత లేక నిలిపేశారు. వీటిని పూర్తి చేసేందుకు మేం సహకరిస్తాం. ఈ నిర్ణయంతో 3.73 లక్షల మంది బీసీలకు, 1.57 ఎస్సీలకు, 46 వేల మంది ఎస్టీలకు, 22 వేల మంది గిరిజనులకు మేలు జరుగుతుంది. ఈ అదనపు సాయం వల్ల ప్రభుత్వానికి రూ.3,220 కోట్ల ఖర్చవుతుంది. ఇంటి నిర్మాణాలు చేపట్టడంతోపాటు... తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, రోడ్లు, గ్యాస్ కనెక్షన్, సోలార్ విద్యుత్, ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటాం.”అని ముఖ్యమంత్రి తెలిపారు.

### అన్ని వర్గాలకు న్యాయం చేస్తాం

సుస్థిర ప్రభుత్వంతోనే సుపరిపాలన, అభివృద్ధి సాధ్యం. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామిక వేత్త తయారు కావాలి. డ్వాక్రా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారుచేస్తాం. రూ. 50 వేల కోట్ల బ్యాంకు రుణాలు తీసుకున్న పొదుపు మహిళలు సకాలంలో చెల్లిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంటిపైనే కరెంటు తయారు చేసుకునేలా సోలార్ ఏర్పాట్లు చేస్తాం. ఒకప్పుడు పొలంలో పంటలు పండేవి. ఇప్పుడు కరెంటు ఉత్పత్తి చేసే పరిస్థితి వచ్చింది. గత ప్రభుత్వం తాగునీటి పథకాలను కూడా నిర్వీర్యం చేసింది. జల్ జీవన్ మిషన్ ద్వారా కేంద్రం ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు ఇవ్వాలని నిర్ణయించింది. గత ప్రభుత్వం పులివెందులకు కూడా నీరివ్వలేదు. త్వరలో పులివెందులకూ తాగునీరు అందిస్తాం. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ అమలు చేశాం. మహిళలకు దీపం పథకం కింద ఉచితగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. అర్హులకు పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. రైతులకు మూడు విడతలుగా ఆర్థిక సాయం అందించేలా అన్నదాత సుఖీభవ పథకాన్నీ అమలు చేస్తున్నాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 మందిని ఉపాధ్యాయులుగా భర్తీ చేశాం. వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగం, పెట్టుబడులు అనే మాట వినపడలేదు. నాడు పారిశ్రామికవేత్తలు పారిపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 17 నెలల కాలంలో రూ. 10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఒప్పందాలను కుదుర్చుకున్నాం. విశాఖ సీఐఐ సదస్సులో మరో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకుంటాం. 20 లక్షల మందికి ఉద్యోగాల కల్పన హామీకి కట్టుబడి ఉన్నాం. ఐదేళ్లలో కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేకపోయారు. కూటమి ప్రభుత్వం రాగానే రూ.500 కోట్లు విడుదల చేసి రోడ్లన్నీ మరమ్మతులు చేస్తున్నాం. ప్రజలు కూడా తమ ఆలోచన విధానాన్ని మార్చుకోవాలి. కులం, మతం, ప్రాంతం అని చూడకుండా... మంచి చేసే వారిని ఆశీర్వదించాలి.”అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.


### నదుల అనుసంధానంతో కరువుకు చెక్

నదుల అనుసంధానం నా జీవిత ఆశయం. గంగా-కావేరి అనుసంధానం జరిగితే దేశంలో కరువు అనే మాట వినపడదు. సాగునీటి ప్రాజెక్టులను నేను ఎన్నడూ నిర్లక్ష్యం చేయలేదు. కరువు రహిత రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తాం. ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో తాగు, సాగు నీటి కొరత లేకుండా అన్నిచర్యలు తీసుకుంటున్నాం. వెనిగల్లు ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండింది. మరో రూ.22 కోట్లు ఇస్తే మరిన్ని చెరువులకు నీరు అందే అవకాశం ఉండటంతో వెంటనే మంజూరు చేస్తున్నాం. వచ్చే ఏడాదికి శ్రీనివాసపురం రిజర్వాయర్ పూర్తి చేస్తాం. ఇక్కడ నుంచి చిత్తూరుకు హంద్రీనీవా నీరు మళ్లిస్తాం. అలాగే మొదటి ఫేజ్ లో నల్లమల సాగర్ ద్వారా వెలుగొండకు నీళ్లు తెస్తాం. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నాం. 2029 నాటికి స్వర్ణాంధ్ర సాకారం దిశగా అడుగులు వేస్తున్నాం.”అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొలుసు పార్థసారథి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్ధన్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఏపీ పెట్టుబడులకు భారత్ ఫోర్జ్ గ్రీన్ సిగ్నల్

- **సీఎం చంద్రబాబుతో భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ అమిత్ కల్యాణి భేటీ**
- **రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించిన ముఖ్యమంత్రి**
- **షిప్ బిల్డింగ్, ఎలక్ట్రానిక్స్, పర్యాటక రంగాల్లో పెట్టుబడులకు భారత్ ఫోర్జ్ ఆసక్తి**




**విశాఖ, నవంబరు 12(ఎల్లో సింగం):** సుదీర్ఘ తీరప్రాంతం ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో నౌకా నిర్మాణంతో పాటు పర్యాటక ప్రాజెక్టులు చేపట్టేందుకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పెట్టుబడుల సదస్సు కోసం విశాఖ చేరుకున్న సీఎంతో ప్రముఖ పారిశ్రామిక దిగ్గజ కంపెనీ భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ అమిత్ కల్యాణి భేటీ అయ్యారు. రాష్ట్రంలో షిప్ బిల్డింగ్ తో పాటు అడ్వాన్స్ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిపై ఆసక్తిగా ఉన్నామని అమిత్ కల్యాణి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వెల్లడించారు. ఏపీలో నౌకా నిర్మాణంతో పాటు ఎలక్ట్రానిక్స్ రంగంలో అడ్వాన్స్ ఉత్పత్తుల తయారీకి సంబంధించి పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమని అమిత్ కల్యాణి సీఎంకు వివరించారు. తిరుపతి సమీపంలో అడ్వాన్స్ ఎలక్ట్రానిక్ సెన్సార్ల ఉత్పత్తిని చేపట్టాలని భావిస్తున్నట్టు ఆయన తెలిపారు. అలాగే పర్యాటక రంగంలోనూ కొన్ని ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నట్టు అమిత్ కల్యాణి సీఎంకు తెలిపారు. గండికోట వద్ద రివర్ క్రూయిజ్ ప్రాజెక్టును చేపట్టేందుకు ఆలోచన చేస్తున్నామని ముఖ్యమంత్రికి స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి వాణిజ్య నౌకలతో పాటు డిఫెన్సు నౌకల నిర్మాణానికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని... ప్రస్తుతం ఈ రంగంలో భారత్ లో తయారీ అతి తక్కువగా ఉందని దీనిని దేశంలోని కంపెనీలు వినియోగించుకోవాల్సి ఉందని అన్నారు. భారత్ ఫోర్జ్ సంస్థ చేపట్టే ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఏపీ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సీఎం స్పష్టం చేశారు. పర్యాటక ప్రాజెక్టులు చేపట్టేందుకు వీలుగా గండికోట, పాపికొండలు, అరకు వ్యాలీ లాంటి ప్రాంతాలు అనుకూలమని అన్నారు. అలాగే వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటుకూ విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో హెూటళ్ల నిర్మాణాన్ని కూడా ప్రోత్సహిస్తున్నామని.. వచ్చే రెండేళ్లలో పెద్దఎత్తున హెూటల్ రూమ్‌లు అందుబాటులోకి వస్తాయన్నారు. అరకు కాఫీ లాంటి ఉత్పత్తులను కూడా గ్లోబల్ బ్రాండ్లుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ కు తెలిపారు. హైదరాబాద్- అమరావతి- చెన్నై- బెంగుళూరు నగరాలను కలుపుతూ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కూడా రానున్నట్టు సీఎం వివరించారు. సమావేశం అనంతరం భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ అమిత్ కల్యాణిని శాలువాతో సీఎం సత్కరించారు. ఈ సమావేశంలో పరిశ్రమలు, ఈడీబీకి చెందిన అధికారులు, భారత్ ఫోర్జ్ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.

# పార్టనర్ షిప్ సమ్మిట్‌కు ముందే విశాఖలో ఐటి కంపెనీల జాతర!

- **నేడు 4 ఐటి కంపెనీలకు మంత్రి లోకేష్ చేతులమీదుగా భూమిపూజ**
- **రహేజా గ్రూప్ ఐటి స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్టుకూ శ్రీకారం**
- **వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేష్**



**అమరావతి, నవంబరు 12(ఎల్లో సింగం):** విశాఖపట్నంలో ఈనెల 14-15 తేదీల్లో పార్టనర్ షిప్ సమ్మిట్ - 2025ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న నేపథ్యంలో అంతకు ఒకరోజు ముందే అక్కడ పలు ఐటి కంపెనీలకు మంత్రి నారా లోకేష్ భూమిపూజ చేయనున్నారు. భాగస్వామ్య సదస్సులో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో భారీఎత్తున పెట్టుబడులు రానుండగా, ఈ రోజు నాలుగు ఐటి కంపెనీలతో పాటు రహేజా ఐటి స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్టు, వరల్డ్ ట్రేడ్ సెంటర్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు. ఇప్పటికే టిసిఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు విశాఖలో తమ డెవలప్ మెంట్ సెంటర్లను నెలకొల్పేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. టిసిఎస్ ద్వారా 12వేల ఉద్యోగాలు, కాగ్నిజెంట్ ద్వారా 8వేల ఉద్యోగాలు లభించనున్నాయి. మంత్రి లోకేష్ కృషితో గూగుల్ సంస్థ అమెరికా వెలుపల ప్రపంచంలోనే అతిపెద్ద ఎఐ హబ్ ను రూ.1.35లక్షల కోట్లతో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విశాఖపట్నంపై జాతీయ, అంతర్జాతీయ ఐటి సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి.

**1). సెయిల్స్ సాఫ్ట్ వేర్** (SAILS SOFTWARE INC)

విశాఖపట్నం ఐటి హిల్ నెం.3లో సెయిల్స్ సాఫ్ట్ వేర్ సంస్థ ఏర్పాటుచేయనున్న అడ్వాన్స్ సాఫ్ట్ వేర్ ఇన్నొవేషన్ అండ్ ఎఐ ఎక్సలెన్స్ సెంటర్ కు మంత్రి లోకేష్ భూమి పూజ చేయనున్నారు. దీనిద్వారా 300కు పైగా ఐటి నిపుణులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. డిజిటల్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఎఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఎఐ, క్లౌడ్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యాధునిక ఎంటర్ ప్రైజ్ సొల్యూషన్స్ పై సెయిల్స్ సాఫ్ట్ వేర్ దృష్టి సారిస్తుంది. భారత్ తో పాటు యుఎస్, యుకెలలో క్లయింట్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ సంస్థ భారత్ లో క్లౌడ్ డెలివరీ కేంద్రాలు, ఆర్ అండ్ డి హబ్ లను నిర్వహిస్తోంది.

**2). ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్** (ISPACE SOFTWARE SOLUTIONS)

విశాఖ ఐటి హిల్ నెం.2లో ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ యూనిట్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్రంలో ప్రొడక్ట్ డెవలప్ మెంట్, మెయింటెనెన్స్ సర్వీసెస్, ఐటి సొల్యూషన్స్, ఐటిఓ సేవల డెలివరీ కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఎఐ, ఆటోమేషన్-ఎనేబుల్డ్ BPO/KPO సామర్థ్యాలతో హెల్త్‌కేర్ ITES సేవల డెలివరీ, ఏజెంట్ AI, జనరేటివ్ AI సొల్యూషన్స్‌పై దృష్టి సారించి, విశాఖలో ఆర్ అండ్ డి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుంది. 60 మిలియన్ డాలర్ల వార్షికాదాయం కలిగిన ఐ స్పేస్ సంస్థ... ప్రస్తుతం భారత్‌లో 1200మంది, యుఎస్‌లో 300 మంది సిబ్బందిని కలిగి ఉంది.

**3). టెక్ తమ్మిన సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్** (TECH TAMMINA SOFTWARE SOLUTIONS)

విశాఖ ఐటి హిల్ నెం.2లో టెక్ తమ్మిన సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సంస్థకు మంత్రి లోకేష్ భూమిపూజ చేస్తారు. విశాఖ యూనిట్ ద్వారా లో-కోడ్, ఎఐ టెక్నాలజీలపై దృష్టిసారించడం ద్వారా తమ పోర్ట్ ఫోలియోను బలోపేతం చేయాలని భావిస్తోంది. రాబోయే ఐదేళ్లలో 2వేలమంది వరకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది. భారత్, యుఎస్ఎ, యుకె, యుఎఇలలో టెక్ తమ్మిన తమ కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

**4). ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్** (PHENOM PEOPLE PRIVATE LIMITED)

విశాఖ ఐటి హిల్ నెం.2లో ఫినోమ్ (phenom) గ్లోబల్ డెవలప్ మెంట్ సెంటర్‌కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేస్తారు. దీనిద్వారా ఎఐ, సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్, ఇన్నొవేషన్ కార్యకలాపాలను ఫినోమ్ సంస్థ నిర్వహిస్తుంది. తొలివిడతలో రూ.20కోట్ల పెట్టుబడితో యూనిట్ ను నెలకొల్పి 400మందికి ఉపాధి కల్పిస్తారు. రెండోవిడతలో రూ.185 కోట్ల పెట్టుబడితో 2,100మందికి ఉద్యోగాలు కల్పిస్తారు. అడ్వాన్స్ ప్రొడక్ట్ డెవలప్ మెంట్, ఎఐ రీసెర్చి, కస్టమర్ డెలివరీ ఎక్సలెన్స్ పై ఫినోమ్ దృష్టి సారిస్తుంది.

**5). రహేజా ఐటి స్పేస్ అండ్ రెసిడెన్షియల్ ప్రాజెక్టు** (K.RAHEJA CORP)

విశాఖపట్నం మధురవాడ ఐటి హిల్ నెం.3లో రహేజా ఐటి స్పేస్ అండ్ లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్టుకు మంత్రి లోకేష్ భూమిపూజ చేస్తారు. విశాఖనగరానికి పెద్దఎత్తున ఐటి, కంపెనీలు, డేటా సెంటర్లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు వస్తున్న నేపథ్యంలో ఆయా కంపెనీలకు అవసరమైన ఐటి స్పేస్, రెసిడెన్షియల్ లగ్జరీ ఫ్లాట్లను రహేజా సంస్థ నిర్మిస్తుంది. తొలివిడతలో రూ.2,172 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రహేజా సంస్థ...8వేల మందికి ఉపాధి కల్పిస్తుంది. 5.9 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కలిగిన రహేజా సంస్థ... దేశవ్యాప్తంగా కమర్షియల్ ఆఫీస్ స్పేస్, రెసిడెన్షియల్, హాస్పిటాలిటీ, రిటైల్, మాల్స్ సెగ్మెంట్‌లో కీలకపాత్ర పోషిస్తోంది. మైండ్ స్పేస్ REIT ద్వారా 300కు పైగా ప్రధాన క్లయింట్లకు రహేజా ఐటి స్పేస్ సేవలను అందిస్తోంది.

**6). వరల్డ్ ట్రేడ్ సెంటర్** (WORLD TRADE CENTRE - WTC)

విశాఖ యండాడలో కపిల్ గ్రూప్ ఆధ్వర్యాన వరల్డ్ ట్రేడ్ సెంటర్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు. 7.5 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సాంకేతికతతో డబ్ల్యూటిసిని నిర్మిస్తారు. విశాఖలో నిర్మించే వరల్డ్ ట్రేడ్ సెంటర్ ద్వారా వాణిజ్యసేవలు, నాలెడ్జి సేవలు అందిస్తారు. వ్యాపారులకు అవసరమైన పూర్తిస్థాయి సమాచారంతో పాటు నైపుణ్యాలను కూడా అందిస్తారు. ఇక్కడ వ్యాపార ప్రతినిధులు, భాగస్వాములకు సంబంధించి బిజినెస్ నెట్ వర్కింగ్, మార్కెట్ యాక్సెస్ లతో కన్సల్టింగ్ నెట్ వర్క్ తో అనుసంధానం చేస్తారు. ప్రాంతీయ, జాతీయ అభివృద్ధికి దోహదపడే పరిశ్రమలకు విశాఖ వరల్డ్ ట్రేడ్ సెంటర్ మద్దతునిస్తుంది. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం, పెట్టుబడుల ఆకర్షణ, హైవాల్యూ జాబ్ క్రియేషన్ లక్ష్యాలుగా ఏర్పాటవుతున్న ఈ సంస్థ రాష్ట్రంలో ఆర్థిక వృద్ధిని గణనీయంగా ప్రభావితం చేస్తుంది.

# భాగస్వామ్య సదస్సుకు సన్నద్ధమైన విశాఖ

- **14, 15 తేదీల్లో ఏపీ ప్రభుత్వం - సీఐఐ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహణ**
- **దేశ, విదేశాల నుంచి 100పైగా ప్రతినిధుల పాల్గొనడం**
- **పెట్టుబడిదారులతో భేటీ కానున్న సీఎం చంద్రబాబు**
- **సదస్సు వేదికగా సమావేశాలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**
- **నాలుగు రోజుల పాటు విశాఖలోనే సీఎం చంద్రబాబు**
- **ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా సదస్సుకు భారీ ఏర్పాట్లు**
- **రాష్ట్రంలో పెట్టుబడులు, యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా భాగస్వామ్య సదస్సు**
- **ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చేతుల మీదగా రేపు సదస్సు ప్రారంభం**




అమరావతి, నవంబర్ 12(ఎల్లో సింగం) :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (CII) సంయుక్తంగా నిర్వహిస్తున్న 30వ 'సి.ఐ.ఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్-2025' కోసం విశాఖ సన్నద్ధం అయ్యింది. సదస్సు ను విజయవంతంగా నిర్వహించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తునారు. అందుకు తగినట్టుగా అధికార యంత్రాగాన్ని సన్నద్ధం చేశారు. 'ఇన్వెస్ట్ ఇన్ ఆంధ్రప్రదేశ్' అనే సందేశాన్ని ఈ సమ్మిట్ ద్వారా ప్రపంచానికి చాటి చెప్పాలని ముఖ్యమంత్రి సంకల్పించారు. గ్రీన్ ఎనర్జీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, స్పేస్, డిఫెన్స్, టూరిజం రంగాల్లో భారీగా పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు విశాఖపట్నంను భారత తూర్పు తీరంలో గ్లోబల్ ట్రేడ్ గేట్‌వే గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. విశాఖలోని ఆంధ్ర విశ్వ విద్యాలయ ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా సదస్సు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ - ఇండియాస్ రోడ్ మ్యాప్ టు వికసిత్ భారత్-2047' థీమ్‌తో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. 100కి పైగా విదేశీ ప్రతినిధులు పాల్గొనే అవకాశంతో పాటు పెట్టుబడులకు సంబంధించి 30కి పైగా అవగాహనా ఒప్పందాలు జరగనున్నాయి. బుధవారం నుంచి సదస్సు ముగిసే శనివారం వరకు వివిధ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అవుతారు. రాష్ట్రంలో ప్రాంతాల వారీగా వివిధ రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి ఈ వేదిక నుంచి వారికి వివరించనున్నారు. అలాగే రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్రధాన థీమ్ సెషన్లు నిర్వహిస్తారు. పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

**నవంబర్ 12, బుధవారం :**

బుధవారం ముఖ్యమంత్రి విశాఖ చేరుకున్న



అనంతరం భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ అమిత్ కళ్యాణితో సమావేశం అవుతారు. తర్వాత భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సీఐఐ ప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షిస్తారు.

**నవంబర్ 13, గురువారం :**

గురువారం విశాఖలోని నొవటెల్‌లో 'పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ - ఇండియా - యూరప్ కోపరేషన్ ఫర్ సస్టెయినబుల్ గ్రోత్' అంశంపై జరిగే ఇండియా-యూరోప్ బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. గ్రీన్ షిఫ్ట్, సస్టైనబుల్ ఇన్నోవేషన్, యూరోపియన్ పెట్టుబడులపై చర్చలు జరుపుతారు. మధ్యాహ్నం తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతినిధులతో ముఖ్య భేటీలు ఉన్నాయి. ఎస్పీపీ పంప్స్ లిమిటెడ్, రెన్యూ పవర్, బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్, మురుగప్ప గ్రూప్, జూల్ గ్రూప్, హీరో ఫ్యూచర్ ఇంజినీర్స్ ప్రతినిధులతో సీఎం సమావేశమై చర్చిస్తారు. సాయంత్రం 'వైజాగ్ ఎకనమిక్ రీజియన్' కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 'స్పెషల్ మీటింగ్ ఆఫ్ సీఐఐ నేషనల్ కౌన్సిల్'కు హాజరవుతారు.

**నవంబర్ 14, శుక్రవారం :**

శుక్రవారం 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సును భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించనున్నారు. ఏపీ పెవిలియన్ ప్రారంభోత్సవంలో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ కూడా పాల్గొంటారు. యూసుఫ్ అలీ, బాబా కళ్యాణి, కరణ్ అదానీ వంటి విశిష్ట అతిథులు దీనికి హాజరు కానున్నారు. సదస్సు ప్రారంభ కార్యక్రమం తర్వాత 'టెక్నాలజీ, ట్రస్ట్, ట్రైడ్' సెషన్ జరగనుంది. మధ్యాహ్నం జరిగే 'ఏఐ ఫర్ వికసిత్ భారత్' సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. ఆర్టిఫీషియల్ ఇంటిజెన్స్ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధికి ఏ విధంగా దోహద పడుతుందో సీఎం తన ప్రసంగంలో వివరిస్తారు. సింగపూర్ నుంచి విజయవాడకు నేరుగా విమాన సర్వీసులు నడిపేలా రాష్ట్ర ప్రభుత్వం సింగపూర్ ప్రతినిధులతో

ఒప్పందం చేసుకోనుంది. సాయంత్రం రాష్ట్ర ఆర్థిక శాఖ నిర్వహించే 'రీఇమేజినింగ్ పబ్లిక్ ఫైనాన్స్ సమ్మిట్'లో సీఎం పాల్గొంటారు. సంజీవ్ గోయింకా గ్రూప్ వైస్ చైర్మన్‌తో సమావేశమై అనంతరం విశాఖలో లులూ నిర్మించే నూతన మాల్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారు. రాత్రికి వివిధ కంపెనీలు ప్రభుత్వ ప్రతినిధులు, ఆహ్వానితుల గౌరవార్థం ఇచ్చే గాలా డిన్నర్‌లో పాల్గొంటారు.

**నవంబర్ 15, శనివారం :**

సదస్సు రెండో రోజు శనివారం... ఉదయం బ్లూమ్‌బెర్గ్ మీడియా ఇంటరాక్షన్‌లో సీఎం పాల్గొంటారు. తర్వాత రేమండ్, శ్రీసిటీ, ఇండోసోల్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. అలాగే... బహ్రెయిన్, న్యూజిలాండ్, కెనడా, జపాన్ ప్రతినిధులతో భేటీ అవుతారు. మధ్యాహ్నం వరల్డ్ ఎకనమిక్ ఫోరానికి చెందిన 'సెంటర్ ఫర్ ఫ్రంటయిర్ టెక్నాలజీస్'ను ప్రారంభిస్తారు. అనంతరం గూగుల్ సంస్థ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం ఎవోయూల మార్పిడి కార్యక్రమం నిర్వహించనున్నారు. సదస్సు చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహిస్తారు. భాగస్వామ్య సదస్సుతో సాధించిన ఫలితాలను వివరిస్తారు.

**రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు అవకాశం :**

సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించడం ద్వారా రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వస్తాయని, ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు జరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ సదస్సును విజయవంతం చేసేందుకు ఇప్పటికే సింగపూర్, యూఏఈ, యూకే వంటి దేశాల్లో పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తూ ముఖ్యమంత్రి రోడ్ షోలు, పర్యటనలు నిర్వహించారు. అటు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా పలువురు ఇతర మంత్రులు దేశ, విదేశాల్లో పెట్టుబడుల కోసం పలు సంస్థల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు. భాగస్వామ్య సదస్సు ద్వారా పెద్ద ఎత్తున పరిశ్రమలు రాష్ట్రంలో ఏర్పాటుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది.






# ఏపీలో ట్రిలియన్ డాలర్ల పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం

- గత 16 నెలల్లో ఏపీకి 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి
- ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ ఏకైక అజెండా
- ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో ముందుకు వెళ్తున్నాం
- సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌పై ఢిల్లీలో విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్



**న్యూఢిల్లీ, నవంబర్ 12(ఎల్లో సింగం):** ఏపీలో ట్రిలియన్ డాలర్ల పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌పై ఢిల్లీలో విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. విశాఖపట్నంలో ఈ నెల 14,15 తేదీల్లో జరగబోయే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌కు మిమ్మల్ని ఆహ్వానించేందుకు ఇక్కడకు వచ్చాను. రాష్ట్రం కోసం యువగళం పేరుతో 3,132 కిలోమీటర్లు పాదయాత్ర చేశాను. పాదయాత్రలో ఎదురైన అనేక సంఘటనలు నన్ను తీర్చిదిద్దాయి. పాదయాత్ర సమయంలో గంగాధర నెల్లూరులో మోహన అనే మహిళతో మాట్లాడాను. తన భర్త మద్యానికి బానిసై చనిపోయాడని, రోడ్డు పక్కన బజ్జీలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నానని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఏం ఆశిస్తున్నారని సదరు మహిళను అడిగినప్పుడు.. తన ఇద్దరు పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఆ సమయంలో యువత అంతా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అడిగారు.

**గత 16 నెలల్లో ఏపీకి 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి**

ఎన్నికల సమయంలో మేం ఆరు హామీలు ఇచ్చాం. మొదటి హామీ కూటమి ప్రభుత్వం ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పిస్తామని చెప్పాం. ఇది కేవలం లక్ష్యం మాత్రమే కాదు.. ఇది మా యువతకు ఇచ్చిన ప్రమాణం. దేశంలో ఏ రాష్ట్రం ఇప్పటివరకు చేపట్టని ఎంప్లాయిమెంట్ విషన్ ఇది. అందుకే మేం రూపొందించిన ప్రతి పాలసీ కూడా ఉద్యోగాల సృష్టికోసమే రూపొందించాం. ఉద్యోగాల కల్పనే ఏకైక అజెండాగా పెట్టుకున్నాం.

గత 16 నెలల్లో 120 బిలయన్ డాలర్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయి. ఇవి కేవలం సంతకాలకి పరిమితమైన ఎంవోయూలు కావు. నిజమైన ప్రాజెక్టులు. కొన్ని ప్రాజెక్టులకు ఎంవోయూలు కూడా కుదుర్చుకోలేదు. ఉదాహరణకు ఆర్సెలర్ మిట్టల్. దేశంలో అతిపెద్ద ఉక్కు కర్మాగారం. ఆర్సెలర్ మిట్టల్ తో మేం ఎలాంటి ఎంవోయూ చేసుకోలేదు. ఆదిత్య మిట్టల్ తో ఒక్క జూమ్ కాల్ ద్వారా ఆ సంస్థ వచ్చింది. మరో ఉదాహరణ గూగుల్. దేశంలో అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి గూగుల్ డేటా సిటీ విశాఖకు వచ్చింది. దేశంలోనే ప్రముఖ 10 సోలార్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీల్లో 5 సంస్థలు ఏపీని ఎంచుకున్నాయి. బీపీసీఎల్ లక్ష కోట్ల పెట్టుబడితో భారీ రిఫైనరీ ప్రాజెక్ట్ ను స్థాపిస్తోంది. ఎన్టీపీసీ రూ.1.65 లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ను అభివృద్ధి చేస్తోంది.

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం**

ఈ పెట్టుబడుల ద్వారా ఎంతమందికి ఉద్యోగాలు వస్తున్నాయనేదే ముఖ్యం. విశాఖలో జరిగే పార్టనర్ షిప్ సమ్మిట్ లో కూడా పెట్టుబడులకు వేగవంతమైన సౌకర్యాల కల్పన కోసం ఏపీని ఎంచుకోవాలనే థీమ్ తో ముందుకు వెళ్తున్నాం. రాష్ట్రంలో పెట్టుబడుల వేగం ఎంతో పెరిగింది. స్థానిక కంపెనీలు, ఎంఎస్ఎంఈలు కూడా వెయ్యి కోట్లకు పైగా క్యాపిటల్ ఎక్స్ పాన్షన్ చేస్తున్నాయి. నెల రోజులు ఆలస్యం అయినా మొత్తం బిజినెస్ ప్లాన్ మారిపోతోంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనేది చాలా ముఖ్యం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల వల్ల పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం. అందుకే టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలు వచ్చాయి. ఇది కేవలం ఐటీ రంగానికే కాదు. బ్లూ కాలర్ ఉద్యోగాలు, హాస్పిటాలిటీ వరకు విస్తరించింది. పర్యాటక రంగాన్ని ఇండస్ట్రీగా గుర్తించిన తొలి రాష్ట్రాల్లో ఏపీ ఒకటి. వచ్చే మూడేళ్లలో 50వేల హోటల్ గదులు సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

**ఏపీలో నమో(NAMO) ప్రభుత్వం ఉంది**

పెట్టుబడిదారులు ఏపీని ఎందుకు ఎంచుకోవాలో మూడు కారణాలు చెబుతాను. ఒకటి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. రెండోది సమర్థవంతమైన నాయకత్వం. చంద్రబాబునాయుడుకి అనుభవం కలిగిన మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. మూడోది పరిపాలన. పలు రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్ ఉండగా.. ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ఏపీలో నమో(NAMO) ప్రభుత్వం ఉంది. నాయుడు, మోడీ. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుస్తాం. ఈ కారణాల వల్ల యువ పారిశ్రామిక వేత్తలు ఏపీని ఎంచుకుంటున్నారు.

విశాఖలో నవంబర్ 14,15 తేదీల్లో పార్టనర్ షిప్ సమ్మిట్ నిర్వహణకు ఏపీకి అవకాశం ఇచ్చినందుకు సీఐఐకి ధన్యవాదాలు. చంద్రబాబునాయుడుతో సీఐఐకి మంచి అనుబంధం ఉంది. విశాఖలో జరిగే పార్టనర్ షిప్ ఎందుకంటే.. పెట్టుబడిదారులు, పాలసీ మేకర్లు, ప్రభుత్వం, ప్రజలందరూ కలిసి భవిష్యత్ అవకాశాలను పరిశీలించే వేదిక. క్వాంటమ్, ఏఐ, మెటీరియల్ సైన్సెస్ రంగాల్లో భవిష్యత్ అవకాశాలను పరిశీలించబోతున్నాం. 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు సంబంధించి ప్రభుత్వం 410 ఒప్పందాలు కుదుర్చుకోనుంది. వీటి ద్వారా 7.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్, కేంద్ర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఈ సమ్మిట్ కు రానున్నారు. మొత్తం 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు, 12 అంతర్జాతీయ సంస్థలు, జీ20 దేశాల ప్రతినిధులు, అంతర్జాతీయ వక్తలు హాజరుకానున్నారు. ఈ సదస్సులో మొత్తం 48 సెషన్లు, ఒక ప్లీనరీ, 27 సాంకేతిక సెషన్లు, 3 స్టాండ్ అలోన్ సెషన్లు, 11 రాష్ట్ర పరమైన సెషన్లు ఉంటాయి.

**ఏపీలో ట్రిలియల్ డాలర్ల పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం**

పార్టనర్ షిప్ సమ్మిట్ జరిగే సమయంలో రూ.2.7 లక్షల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలి. అప్పుడే దేశం విజయం సాధిస్తుంది. ఏపీలో ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా నిర్దేశించారు. క్లస్టర్ల వారీ విధానంలో పారిశ్రామికాభివృద్ధికి కృషిచేస్తున్నామని మంత్రి లోకేష్ వెల్లడించారు.

# నాయుడు + మోడీ = నమో

- ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కారు పరుగులు
- మా ముఖ్యమంత్రికి కొత్తనగరాలు నిర్మించిన చరిత్ర ఉంది
- ఆ అనుభవంతోనే అద్భుతమైన అమరావతి నిర్మాణం చేపట్టారు
- భారీ పెట్టుబడుల ఆకర్షణలో చరిత్ర సృష్టిస్తున్నాం
- యుఎస్ - ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో మంత్రి లోకేష్

**న్యూఢిల్లీ, నవంబర్ 12(ఎల్లో సింగం):** ఆంధ్రప్రదేశ్‌లో ఇకపై నమో అంటే నరేంద్ర మోడీ కాదు... నాయుడు అండ్ మోడీ. ఇద్దరు సమర్థ నేతల నేతృత్వాన ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఢిల్లీలో నిర్వహించిన యుఎస్ – ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అడోబ్ చైర్మన్ శంతను నారాయణ్ సంధానకర్తగా వ్యవహరించారు. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ వంటి భారీ పెట్టుబడులతో మేం చరిత్ర సృష్టిస్తున్నాం. బ్రెయిన్ డ్రెయిన్ నుంచి బ్రెయిన్ గెయిన్ చేస్తున్నాం. వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ ద్వారా ఎపిలో పారిశ్రామికాభివృద్ధికి కృషి చేస్తున్నాం. టూరిజం రంగంలో 50వేల హోటల్ రూమ్‌లు లక్ష్యంగా పెట్టుకున్నాం, ఇప్పటికే 8వేల 500 రూమ్ లు వసతి అందుబాటులోకి తెచ్చాం. నేను 180 బిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధిని. మా లక్ష్యం 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ.

ఎపిలో మేం అధికారంలోకి వచ్చిన కేవలం 17నెలల్లో ఇప్పటివరకు 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాం. మా రాష్ట్రంలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెట్టబోతోంది. ఇది భారతదేశ చరిత్రలో సింగిల్ లార్జెస్ట్ ఎఫ్ డిఐ ఇన్వెస్టిమెంట్. ఆర్సెలర్స్ మిట్టల్ సంస్థ భారత్ లో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ను విశాఖపట్నం సమీపంలో నిర్మించబోతోంది. కేవలం ఒకే ఒక్క జూమ్ కాల్ ద్వారా ఈ భారీ ఉక్కుపరిశ్రమను రప్పించగలిగాం. ఎపిలో భారీ పెట్టుబడులు రావడానికి 3 కారణాలు ఉన్నాయి. ఒకటి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. రెండోది మా ముఖ్యమంత్రి చంద్రబాబు లీడర్ షిప్ ట్రాక్ రికార్డు. 3వది డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో చేపట్టిన సంస్కరణలన్నింటినీ ఎపి వెనువెంటనే అమలు చేస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌లో మేం బెస్ట్ ఇన్ క్లాస్ పాలసీలను అమలు చేస్తున్నాం. వివిధ రంగాల్లో పెట్టుబడులకు ముందుకు వచ్చేవారికి అత్యుత్తమ ప్రోత్సహకాలు అందజేస్తున్నాం. పారిశ్రామికవేత్తలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నాం. మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి నాలుగు దశాబ్దాల సుదీర్ఘమైన ట్రాక్ రికార్డు ఉంది. ఒకసారి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత ప్రాజెక్టును మాదిగా భావించి పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే సంస్థలతో కలిసి వాట్సాప్ గ్రూప్ లను ఏర్పాటుచేసి పురోగతిపై నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. పూర్తి పారదర్శకమైన విధానాలు అనుసరిస్తుండటంతో ఒకరివెంట మరొకరు ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు.

ఎఐ, క్వాంటమ్ వంటి అధునాతన సాంకేతికలను అందిపుచ్చుకుంటూ క్లస్టర్ బేస్డ్ అభివృద్ధికి మేం ప్రాధాన్యతనిస్తున్నాం. పరిశ్రమలకు అనువైన ఎకోసిస్టమ్ అభివృద్ధి చేయడంలో విద్యారంగం కీలకపాత్ర పోషిస్తుంది. యూనివర్సిటీ స్థాయిలో కరిక్యులమ్ ప్రక్షాళన చేసి ఎఐ పాఠ్యాంశాలను ప్రవేశపెడుతున్నాం. హైదరాబాద్ ఐఎస్ బి నమూనాలో ఆంధ్రప్రదేశ్ లో ఎఐ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబునాయుడు గారి నేతృత్వాన స్కిల్ సెన్సస్ చేపట్టాం. మంగళగిరి నియోజకవర్గంలో తొలుత ఇది విఫలమైంది... ఎఐ ద్వారా స్కిల్ సెన్సస్ చేపట్టాలని చంద్రబాబు గారు మాకు దిశానిర్దేశం చేశారు. సాధారణ ఎసి మెకానిక్, కార్పెంటర్ వంటి వారి స్కిల్ ఎసెస్ మెంట్ కోసం ఎఐ ఆధారిత విధానం అమలు చేస్తున్నాం. దీనిద్వారా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత నిస్తున్నాం.

మా ముఖ్యమంత్రి చంద్రబాబుకి కొత్త నగరాలు నిర్మించిన ట్రాక్ రికార్డు ఉంది. ఇప్పుడు అమరావతి మాదిరిగానే గతంలో సైబరాబాద్ నిర్మించారు. సింగపూర్ ఆర్చిటెక్టుల ద్వారా కృష్ణానది పరీవాహకంలో గుంటూరు – విజయవాడల నడుమ సుందరమైన అమరావతి నగర నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇందులో రైతులను కూడా భాగస్వాములుగా చేశాం. 30వేలమంది రైతులు రాజధాని నిర్మాణానికి స్వచ్ఛందంగా భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసి వారికి అభివృద్ధిచేసిన ప్లాట్లు ఇస్తామని చెప్పడంతో వారు అంగీకరించారు. భారత్ లో కొత్తనగరాల నిర్మాణానికి మేం చేపట్టిన ల్యాండ్ పూలింగ్ విధానం దిక్సూచిగా నిలుస్తుంది. ఆంధ్రప్రదేశ్ ను కాలిఫోర్నియా ఆఫ్ ఈస్ట్ గా పిలువ వచ్చు. మాకు సుదూర తీరప్రాంతం, తీరం పొడవునా అందమైన నగరాలు ఉన్నాయి. పరిశ్రమలకు అనువైన వాతావరణాన్ని అభివృద్ధి చేస్తున్నాం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ సమయం నడుస్తోంది. గూగుల్, మెటా, ఆర్సెలర్ మిట్టల్ వంటి భారీ పెట్టుబడుల ఆకర్షణ ద్వారా మీ కళ్లముందే చరిత్ర సృష్టించబోతున్నాం. మీరు మా రాష్ట్రాన్ని సందర్శించి మేం అమలు చేస్తున్న విధానాలను పరిశీలించండి. 2047 నాటికి భారత్ ప్రపంచంలో నెం.1గా ఉండాలన్నదే మా ఆకాంక్ష.

మేం క్లస్టర్ బేస్డ్ అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యత నిస్తున్నాం. వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ ద్వారా పారిశ్రామికాభివృద్ధికి కృషిచేస్తున్నాం. ఇందులో మొదటిది వర్టికల్ ఇంటిగ్రేషన్. ఇందులో స్కిల్ డెవలప్ మెంట్, సర్టిఫికేషన్ వంటివి అంతర్భాగంగా ఉంటాయి. రెండవది సోషల్ ఎకో సిస్టమ్ అభివృద్ధి. టూరిజం, ఎక్సయిజ్ శాఖల్లో ప్రగతిశీల విధానాలను అమలు చేస్తున్నాం. బ్లూకాలర్, వైట్ కాలర్ జాబ్స్ పై కూడా మేం దృష్టిసారించాం. పరిశ్రమల ఆకర్షణకు హాస్పిటాలిటీ కూడా చాలా ముఖ్యం. ఇందుకోసం రాబోయే అయిదేళ్లలో 50వేల హోటల్ రూమ్ లను సిద్ధం చేయాలని నిర్ణయించాం. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమల అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. ఇతర రాష్ట్రాలకంటే మేం ముందువరుసలో ఉండటానికి ఇది కూడా ఒక కారణం. హెచ్ ఆర్ డి, ఐటి శాఖలను నేను ఛాలెంజ్ గా స్వీకరించాను. వ్యవస్థలో మార్పునకు విద్యాశాఖ సరైందని భావించి దానిని స్వీకరించాను. నేడు ఉన్నతస్థానాల్లో ఉన్న ప్రతిఒక్కరూ విద్యద్వారా లబ్ధి పొందినవారే. ప్రాథమిక స్థాయి యూనివర్సిటీ వరకు విద్యావ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాను. ఐటి శాఖ ద్వారా భవిష్యత్ సాంకేతికలను యువతకు అందించేందుకు ఆ శాఖను చేపట్టాను. దేశంలో హెచ్ఆర్ డి, ఐటి శాఖల కలసి నిర్వహించిన మంత్రిని తాను మాత్రమేనని మంత్రి లోకేష్ చెప్పారు.

# సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం

## అన్నమయ్య జిల్లా పర్యటన ప్రారంభం



### -హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికిన ఏపీ ఖాదీ బోర్డు చైర్మన్ కె.కె. చౌదరి

చిట్వేల్, నవంబర్ 12: ఎల్లో సింగం ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు బుధవారం అన్నమయ్య జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా, జిల్లా సరిహద్దుల్లోని హెలిప్యాడ్ వద్ద పార్టీ నాయకులు, ఉన్నతాధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా, ఏపీ రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కె.కె. చౌదరి ముఖ్యమంత్రి పుష్పగుచ్ఛం అందించి, సాదరంగా జిల్లాలోకి ఆహ్వానించారు.

**-అభివృద్ధి కార్యక్రమాలు**

ముఖ్యమంత్రి నేరుగా రాయచోటి నియోజకవర్గం, చిన్నమండెం మండలం, దేవగుడిపల్లికి చేరుకోనున్నారు. అక్కడ పేదల కోసం ప్రభుత్వం నిర్మించిన పక్కా గృహాల గృహప్రవేశాల కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా, ఖాదీ గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కె.కె. చౌదరి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి, నిరుద్యోగ నిర్మూలన, స్వయం ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు.రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి, నిరుద్యోగ నిర్మూలన, స్వయం ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. ఖాదీ మరియు స్వయం ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు పెంచడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటుందని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ముఖ్యమంత్రి పర్యటన జిల్లా ప్రజల్లో, ముఖ్యంగా లబ్ధిదారుల్లో, ఎంతో ఉత్సాహాన్ని నింపింది.

## 3 లక్షల ఇళ్ల పంపిణీ: సీఎం చంద్రబాబుతో రైల్వే కోడూరు నాయకులు

### -దేవగుడిపల్లిలో పీఎంఏవై-ఎన్టీఆర్ గృహ ప్రవేశాల ప్రారంభోత్సవంలో ముక్కా రూపానంద రెడ్డి, అరవ శ్రీధర్ భాగస్వామ్యం

చిట్వేల్, నవంబర్ 12: ఎల్లో సింగం ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం అన్నమయ్య జిల్లా, చిన్నమండెం మండలం, దేవగుడిపల్లి గ్రామంలో నిర్వహించిన ముఖ్యమైన పీఎంఏవై-ఎన్టీఆర్ గృహప్రవేశాల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ ప్రజా వేదిక కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన కీలక నాయకులు ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.

**-ఘన స్వాగతం:**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవగుడిపల్లికి విచ్చేసిన సందర్భంగా హెలిప్యాడ్ నందు రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ నాయకులు, అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌చార్జ్ అండ్ కేయూడీఏ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ముఖ్యమంత్రికి హెలిప్యాడ్ నందు పుష్పగుచ్ఛాలు అందించి, వేదిక వద్దకు తోడ్కొని వెళ్లారు.

**-ప్రజా వేదికలో భాగస్వామ్యం:**

గృహప్రవేశాల ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి ప్రసంగించిన ప్రజా వేదిక కార్యక్రమంలో ముక్కా రూపానంద రెడ్డి మరియు అరవ శ్రీధర్



పాల్గొన్నారు. పేదల కోసం ప్రభుత్వం చేపడుతున్న గృహ నిర్మాణ పథకాల అమలు తీరును వారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా సీఎం చంద్రబాబు నాయుడు కలిసిన శ్రీరామ్ చినబాబు



రాయచోటి (ఎల్లో సింగం)

అన్నమయ్య జిల్లా రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గం, చిన్నమండెంలో 3 లక్షల ఇళ్ళ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వాగతం పలికిన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు..

## ప్రభుత్వ సహాయాన్ని వినియోగించుకుని ఇళ్ళు నిర్మించుకోవాలి : యార్లగడ్డ

గన్నవరం ఎల్లో సింగం)

పేదలందరికీ గృహవసతి కల్పించాలని లక్ష్యంతో ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకాన్ని వినియోగించుకుని లబ్ధిదారులందరూ ఇళ్ళు నిర్మించుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పిలుపునిచ్చారు. గన్నవరం ఐటీ కళాశాల రోడ్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మహమ్మద్ జహీరా నూతనంగా ఇల్లు నిర్మించుకోగా బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే వెంకట్రావ్ దగ్గరుండి లబ్ధిదారులతో గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణ వివరాలను, నిర్మాణానికి ఆయన ఖర్చును జహీరాని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఓసి లబ్ధిదారులకు రూ. 1.80 లక్షలు, బీసీ,ఎస్సీ లబ్ధిదారులకు రూ.2.30 లక్షలు, ఎస్టీ లబ్ధిదారులకు రూ.2.75 లక్షలు ప్రభుత్వం ఉచితంగా సాయం అందిస్తున్నట్లు వివరించారు. గన్నవరం నియోజకవర్గంలో ఈ పథకం కింద 9 వేల మంది లబ్ధిదారులు ఎంపిక కాగా, ఇప్పటివరకు 3859 మంది లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకుంటున్నట్లు చెప్పారు. వచ్చే సంవత్సరం మార్చి నెలాఖరులోగా ఈ పథకం కింద ఇళ్ళు నిర్మించుకోవాల్సి ఉందన్నారు. తక్షణమే అధికారులు లబ్ధిదారులతో మాట్లాడి ఈ పథకం గురించి వారికి అవగాహన కల్పించి ఇంటి నిర్మాణం చేపట్టేలా చూడాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు పట్టణాల్లో టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ గత ప్రభుత్వం లబ్ధిదారులకు ఇల్లు ఇవ్వకుండా పేదలను ఇబ్బంది పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇళ్ల నిర్మాణం చేపట్టి బుధవారం పండుగ వాతావరణం లో రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల మంది గృహప్రవేశాలు చేసారని చెప్పారు. ఈ సందర్భంగా స్థానికులు ఇళ్ల



స్థలాల సమస్యను యార్లగడ్డ దృష్టికి తీసుకురాగా ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న వెంటనే అర్హులైన లబ్ధిదారులందరికీ కుల మత రాజకీయాలకు అతీతంగా ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వివిన్నురం కాలనీలో ఇళ్ల నిర్మాణానికి కరెంటు తీగలు అడ్డుగా ఉన్నాయని వాటిని తొలగించాలని స్థానికులు యార్లగడ్డ ను కోరారు. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమల శెట్టి రమేష్ బాబు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ చిరుమామిళ్ల సూర్యం, ఎంపీటీసీ మద్దినేని వెంకటేశ్వరరావు మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, టిడిపి నాయకులు పాలడుగు నాని, కాసరనేని రంగబాబు, మేడేపల్లి రమ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా పొలిట్ బ్యూరో మెంబర్ వర్ల రామయ్య భేటి అయిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



తిరుపతి నవంబర్ 12(ఎల్లో సింగం)

హైకోర్టు వారి ఆదేశాల మేరకు తితిదే పరకామణి లో జరిగిన దొంగతనం కేసు సీఐడీ విచారణ చేపడుతున్న విషయం విదితమే.ఈ కేసుకు సంబంధించి తెలుగు దేశం తరుపున సిఐడి అడిషనల్ డీజీపీ వారికి 27 సందేహాలతో కూడిన వినతి పత్రం సమర్పణ.ఈ విషయమై తిరుపతి చేరుకున్న తెదేపా పొలిట్ బ్యూరో మెంబర్ వర్ల రామయ్య తుడా చైర్మన్ తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి భేటీ అయ్యారు.తరువాత పద్మావతి గెస్ట్ దగ్గర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తుడా చైర్మన్ తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ గతంలోనే ప్రెస్ క్లబ్ లో దొంగతనం వీడియో చూపించామన్నారు.ఈ పని ఒక్క వ్యక్తి వల్ల సాధ్యపడే పని కాదు అని, కొంతమంది అధికారులు కుమ్మక్కై వాటాలు పంచుకొన్నారని తెలిపారు.ఈ కేసును గత తితిదే చైర్మన్లు వైవీ సుబ్బారెడ్డి,భూమన కరుణాకర్ రెడ్డి,ఈఓ ధర్మారెడ్డి అన్ని తామై వ్యవహరించి,నీరుగార్చి,రాజీ చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రీనరీ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ,యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, శాప్ చైర్మన్ రవి నాయుడు, మీడియా కో ఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధులు బీవీ సుధాకర్ రెడ్డి, సురా సుధాకర్ రెడ్డి,తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులతో రండి

# నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి






పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులతో రావాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. బుధవారం న్యూ ఢిల్లీలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పారిశ్రామికవేత్తలతో సమావేశం కాగా ఆ సమావేశంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఈ నెల 14, 15, 20 వ తేదీలలో ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో ఈ నెల 14, 15, 20వ తేదీలలో 30 వ సి ఐ ఐ (%జ××%) భాగస్వామ్య సధస్సు జరుగుతుందని, వేగంగా నడుచే కంపెనీలు ఆంధ్రప్రదేశ్ ను ఎంచుకోండని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

# నెరవేరనున్న పేదల సొంతింటి కల





చీరాలఎల్లోసింగం)

పేదల సొంతింటి కల సాకారమవుతున్న చారిత్రాత్మక రోజు: చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకములో మన ఇల్లు – మన గౌరవం లో భాగంగా ఈరోజు చీరాల టౌన్ లో 1వ వార్డు 300 కాలనీలో గృహ లబ్ధిదారులను గృహప్రవేశం చేయించి, గృహ పత్రాలను అందించిన శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి సొంతిళ్లు ఉండాలనే ఎన్టీఆర్ గారి ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని.సిఎం చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి వల్ల కేవలం 17 నెలల్లోనే 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి పేదలకు తాళాలు అందిస్తున్నాం. %ూహీహ్(ఖ) – దీూజ: 2,13,180 ,ూహీహ్ (+): 66,397 , ూవీజీవీ% : 5,980 గృహాలు.. ఇలా మొత్తం 2,85,557 గృహాలను పూర్తి చేయడమైంది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే నిర్మాణంలో ఉన్న ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చర్యలు చేపట్టి 3 లక్షల గృహాలను పేదలకు చంద్రబాబు గారు అందించనున్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇళ్ల నిర్మాణంలో జాప్యం లేకుండా 3 లక్షల ఇళ్లను పూర్తి చేసి సామూహిక గృహ ప్రవేశాలకు ప్రభుత్వం నేడు శ్రీకారం చుట్టిందని తెలిపారు.

**మాది మాటల ప్రభుత్వం కాదు..**

చేతల ప్రభుత్వం.. 17 నెలల్లో మూడు లక్షల ఇళ్లు కట్టి లబ్ధిదారులకు అందజేస్తున్నాం.ఈ కార్యక్రమలో మున్సిపల్ కమిషనర్ రషీద్ గారు, అనపర్తి రత్నబాబు గారు, మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ సుబ్బయ్య గారు, కౌన్సిలర్ సత్యానంద గారు పిక్కి నారాయణ గారు, మస్తాన్ రావు గారు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు

# ఆదివాసి అడవి బిడ్డలకు ఎన్నాళ్ళు ఈ తిప్పలు

**-అంబులెన్స్ లో మార్గమధ్యంలో ప్రసవించిన మహిళ**

**-అద్వాన స్థితిలో రోడ్లు అంబులెన్స్ డ్రైవర్ సమయస్ఫూర్తి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

బూర్గంపాడు మండలం చింతకుంట గ్రామం. మడివి రాజి.వయస్సు 23 సంవత్సరాలు. అనే మహిళ నిండు గర్భిణీ కాగా బుధవారం ఉదయం పురిటి నొప్పులు అధికమవడంతో 108 అంబులెన్స్ కు సమాచారం అందించగా. స్పందించిన అంబులెన్స్ సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకుని హుటాహుటిగా ఘటన స్థలానికి చేరుకోవడం జరిగింది. చింతకుంట రోడ్డు అధ్వానంగా తయారైందని ఆదివాసీలు వాపోయారు. అటువంటి గోతుల రోడ్డులో కూడా అంబులెన్స్ పైలెట్ విజయభాస్కర్ చాకచక్యంగా వాహనాన్ని నడిపి నిండు గర్భిణీ అయినటువంటి మహిళను అంబులెన్స్ లో ఎక్కించుకొని హాస్పటల్ కి తీసుకువచ్చే తరుణంలో నొప్పులు అధికం కావడంతో అంబులెన్స్ సిబ్బంది వాహనాన్ని మార్గ మధ్యలో నిలిపి డెలివరీ చేయడం జరిగింది. మహిళ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిందని. ప్రసవ అనంతరం తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని మెడికల్ టెక్నీషియన్ సుభద్ర తెలియజేశారు. సమీప ఆసుపత్రి మొరంపల్లి బంజర పీహెచ్ సీ కి తీసుకెళ్లడం జరిగిందని తెలియజేశారు. ఈ ఆపరేషన్ లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ మరియు పైలెట్ చాకచాక్యంగా వ్యవహరించి నా తీరని బట్టి 108 అంబులెన్స్ సిబ్బందికి చింతకుంట గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఏది ఏమైనాప్పటికీ పాలకులు మారుతున్న ఆదివాసీల బతుకుల మాత్రం మారడం లేదని ఈ రోడ్లు చాలా అద్వానంగా ఉన్నాయని వివిధ మాధ్యమాల ద్వారా పత్రికల ద్వారా ఎన్నిసార్లు విన్నవించుకున్నా గాని అధికారులు గానీ ప్రభుత్వంగానే పట్టించుకోవడంలేదని వారు వారి యొక్క గోడుని వెలిబుచ్చుకుంటున్నారు. ఇకనైనా అధికారులు త్వరితగతిన స్పందించి రోడ్లు వేయవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

# మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట

## పఠాన్ మెహర్ ఖాన్



నందలూరు ,(ఎల్లో సింగం ప్రతినిధి)

2025-26 బడ్జెట్‌లో మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం రూ.5,434 కోట్లు కేటాయించడం పట్ల టీడీపీ ముస్లిం మైనార్టీ నాయకులు పఠాన్ మెహర్ ఖాన్ ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో విద్యారంగంలో విశ్వమానవతా మార్పులు చోటు చేసుకుంటున్నాయని అన్నారు.రెసిడెన్షియల్ స్కూళ్లలో మైనార్టీ విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించడం,యువతకు ఉద్యోగావకాశాలు, ఉపాధి ఆకాంక్షాల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని తెలిపారు.వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ,పిఎం విఖ్యాస్ పథకం కింద నైపుణ్య శిక్షణ, ఇమాములకు రూ.10,000, మౌజనులకు రూ.5,000 గౌరవ వేతనం,హజ్ యాత్రికులకు ఒకొక్కరికి రూ.1 లక్ష ఆర్థిక సాయం వంటి పథకాలు ముస్లిం సమాజ అభివృద్ధికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దూరదృష్టి ఫలితంగా మైనార్టీ సంక్షేమం దిశగా రాష్ట్రం ముందుకు సాగుతోందని, టీడీపీ ప్రభుత్వం ముస్లిం సమాజ అభివృద్ధి పట్ల ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని పఠాన్ మెహర్ ఖాన్ తెలిపారు.ఈ దిశగా నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రివర్యులు లోకేష్ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కుప్పం కడ కార్యాలయంలో జాబ్ మేళా



కుప్పం నవంబర్ 12(ఎల్లోసింగం)

కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని బుధవారం కడ కార్యలయంలో, ఎన్ టి ఆర్ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్, కుప్పం నందు రాండమ్ ఆపరేషనల్ వారి ఆధ్వర్యంలో జరుగు జాబ్ మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ,కుప్పం మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్ , ఏ ఎం సి చైర్మన్ జి ఎం రాజు , ప్రభుత్వ హాస్పిటల్ వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్ ,రెస్కో డైరెక్టర్ తులసినాథ్, కాణిపాకం డైరెక్టర్ నరేష్ , కడ డైరెక్టర్ సతీష్ , పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పంలో పరిశ్రమలు తీసుకుని రావడానికి ఎంతో కృషి చేశారని, అధివిధంగా కుప్పంలో నిరుద్యోగులు లేకుండా ప్రతి ఒక్కరికీ ఉద్యోగం కల్పించాలని ఆయన సుమారు కొన్ని కోట్ల రూపాయలలో పరిశ్రమలు తీసుకుని రావడం జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ప్రతి ఒక మహిళలు ఉద్యోగం చేయడమే కాకుండా స్టార్ట్ అప్ ద్వారా మీరు కూడా ఉద్యోగాలు కల్పించేలా మహిళలు ముందుకు రావాలని తెలిపారు.ప్రతి ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.

# చేతి బోరు కావాలని అడిగిన అక్కగార్ల కాలనీవాసులు

**చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సూచనల మేరకు పంచాయతీ అధికారులు తక్షణ చర్యలు.**



చంద్రగిరి (ఎల్లో సింగం)

చంద్రగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని అక్కగార్ల కాలనీలో స్థానిక ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు కొత్త హ్యాండ్ పంపు బోరు ఏర్పాటు చేయడం జరిగింది.చేతి బోరు అవసరం ఉందని కాలనీవాసులు తెలియజేయగా, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సూచనల మేరకు పంచాయతీ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని బోరు బిగించడం జరిగింది.స్థానిక ప్రజలు ఈ చర్యపై సంతోషం వ్యక్తం చేస్తూ, ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న నూతన చేతి బోరు సమస్యకు ఎమ్మెల్యే చొరవతో పరిష్కారం లభించింది అని తెలిపారు.ప్రజల అవసరాలకు వెంటనే స్పందించిన అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# నక్కలపల్లిలో 22వ రోజు కార్తీక శోభ

**-భవాని శంకర స్వామికి పంచామృతాభిషేకం, నవధాన్యాల అలంకరణ**



చిట్వేల్ నవంబర్ 12: ఎల్లో సింగం ప్రతినిధి

అత్యంత పవిత్రమైన కార్తీక మాస శుభ సందర్భంగా, నక్కలపల్లి గ్రామంలోని శ్రీ భవాని శంకర స్వామి వారి దేవస్థానం లో ఇరువై రెండవ ప్రదోష కాల పూజలు వైభవంగా నిర్వహించారు.బుధవారం సాయంత్రం ప్రదోషకాలమునందు స్వామివారికి ఆలయ అర్చకులు మరియు భక్తులు కలిసి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీ భవాని శంకర స్వామి వారికి నవధాన్యములతో విశేష అలంకరణ చేశారు.కార్తీక మాస ప్రదోషకాల పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని "ఓం నమశ్శివాయ" నామస్మరణ చేశారు. భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి కల్పనకు ప్రత్యేక కృషి

**-విమానయాన రంగంలో నైపుణ్య అభివృద్ధికి కర్నూలు విమానాశ్రయంలో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు**

**-రాష్ట్ర వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పశు సంవర్ధక, డైరీ అభివృద్ధి, మత్స్య శాఖా మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు**

కర్నూలు, నవంబర్ 11:

పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా కృషిచేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పశు సంవర్ధక, డైరీ అభివృద్ధి, మత్స్య శాఖా మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా 50 ఎంఎస్ఎంఈ పార్కులకు కనిగిరి నుంచి ముఖ్యమంత్రి వర్చువల్ గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగా కర్నూలు ఎయిర్ పోర్ట్ లో ఏర్పాటు చేస్తున్న ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ను ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కర్నూలు ఎయిర్పోర్ట్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, ఆంధ్ర ప్రదేశ్ ఎయిర్పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ ఆదిత్య, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం, పాలసీలను అమలుచేయడం వల్ల పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని తెలిపారు. కర్నూలు ఎయిర్పోర్ట్ లో మెల్ స్టార్ ఏవియేషన్స్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎయిర్పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో ఏర్పాటు కానున్న ఈ సంస్థ ద్వారా వాణిజ్య, ప్రైవేట్ పైలట్ లకు శిక్షణ ఇచ్చే ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ %ణ+జూా% ఆమోదిత కోర్సులు.. కమర్షియల్ పైలట్ లైసెన్స్ ప్రైవేట్ పైలట్ లైసెన్స్ , మల్టీ ఇంజన్ రేటింగ్, ఇన్స్ట్రుమెంట్ రేటింగ్ తదితర కోర్సుల్లో శిక్షణ ఇవ్వనుందన్నారు. మొదటి దశలో రెండు ఎకరాల్లో రూ.100 కోట్లతో ఈ సంస్థ ఏర్పాటవుతోందని, ఈ సంస్థ ద్వారా విమానయాన రంగంలో నైపుణ్య అభివృద్ధికి దోహద పడటమే కాకుండా, రాష్ట్రం పైలట్ శిక్షణలో ప్రముఖ కేంద్రంగా తయారు కానుందని మంత్రి తెలిపారు. ఈ సంస్థ ద్వారా ప్రత్యక్షంగా మొదటి దశలో వంద మందికి ప్రత్యక్షంగా, 250 పరోక్షంగా ఉపాధి లభించనుందని, రెండవ మరింత విస్తరించేందుకు ప్రణాళికలు ఉన్నట్లు మంత్రి తెలిపారు. వచ్చే ఏడాది జూలై నాటికి నిర్మాణాలు పూర్తి చేసి వంద మందికి శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.



కర్నూలు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి శర వేగంగా సాగుతోందని తెలిపారు. ఓర్వకల్లు పారిశ్రామిక హక్కు ద్వారా అనేక పరిశ్రమలు, డ్రోన్ సిటీ లాంటి ప్రాజెక్టులు రావడం వల్ల యువతకు విరివిగా ఉపాధి లభిస్తుందని తెలిపారు. కర్నూలు ఎయిర్పోర్ట్ లో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేయడం వల్ల విదేశాలకు పైలట్ ట్రైనింగ్ వెళ్ళే అవసరం తగ్గుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తోందని తెలిపారు. ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు వల్ల విమానయాన రంగ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆంధ్ర ప్రదేశ్ ఎయిర్పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ ఆదిత్య, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, మెల్ స్టార్ ఏవియేషన్స్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ కశ్యప్, సెట్కూరు సీఈఓ డా.వేణు గోపాల్, కర్నూలు ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యా సాగర్, డిఐఓ ప్రవీణ్ రెడ్డి, డీఈ అమృత్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ మరో హామీ అమలు

# 3 లక్షల ఇళ్ల గృహప్రవేశాలకు శ్రీకారం మేడా విజయ శేఖర్

నందలూరు, నవంబర్ 12:(ఎల్లో సింగం ప్రతినిధి)

కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మరో ముఖ్య హామీని అమలు దిశగా నేడు ముందడుగు వేసింది. అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి చేసిన 3 లక్షల 192 ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించి, ఒకేసారి గృహప్రవేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది అని. పేదలకు సొంతిల్లు కల్పించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం నిరంతర కృషి చేసింది అని. ఆ ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా 17 నెలల్లో 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయగలిగాం అని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నేడు ఈ భారీ గృహప్రవేశ కార్యక్రమం జరిగిందని. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పేద కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొంది అని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాల కింద ఈ ఇళ్ల నిర్మాణం జరిగింది అందులో పీఎంఏవై-బీఎల్సీ కింద 2,28,034 ఇళ్లు,పీఎంఏవై గ్రామీణ్ కింద 65,292 ఇళ్లు, పీఎంఏవై-జన్మన్ పథకం కింద 6,866 ఇళ్లు,మొత్తం 3,00,192 ఇళ్ల నిర్మాణం పూర్తయింది అని తెలిపారు.

మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇది కూటమి ప్రభుత్వ సంకల్పబలం,ప్రజా సంక్షేమానికి అంకిత భావానికి నిదర్శనం.ప్రతి పేద కుటుంబానికి గృహ భద్రత కల్పించడం ద్వారా కూటమి ప్రభుత్వం నిజమైన సుస్థిర అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తోంది" అని అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఒకేసారి జరిగే ఈ గృహప్రవేశాల ద్వారా ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీని మరోసారి నిలబెట్టుకుంది అని. పేదల సంతోషం కుటుంబాల



స్థిరత్వం ఇదే కూటమి ప్రభుత్వ అసలు లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు.

# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

## పియంఏవై గృహప్రవేశాలు - పేదల సొంతింటి కల సాకారాలు

### గృహప్రవేశాల కార్యక్రమంలో శాసన సభ్యులు విజయచంద్ర, జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

పేదలకు, నిరుపేదలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయచంద్ర తెలిపారు. బుధవారం ప్రధానమంత్రి ఆవాస యోజన 2.0 కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలోని 30 వ వార్డు జగన్నాథపురం కాలనీలో 340 నూతన గృహాలకు సంబంధించిన ఇళ్ల పట్టాలను జిల్లా కలెక్టర్ తో కలిసి శాసనసభ్యులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్బంగా శాసనసభ్యులు మాట్లాడుతూ పేదలందరికీ సొంతింటి కలను సాకారం చేయడమే కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాయని, జిల్లాలో వేలాది మంది అర్హులైన కుటుంబాలు ఇప్పుడు గౌరవప్రదంగా సొంత ఇళ్లను పొందారని ఆయన తెలిపారు. ప్రతి ఇల్లు నాణ్యతా ప్రమాణాలతో నిర్మించబడి, అన్ని మౌలిక వసతులతో లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. జిల్లాలో సుమారు 22,833 ఇళ్ళు ప్రభుత్వం మంజూరు చేసిందని అందులో 15,661 ఇళ్ళ నిర్మాణం పూర్తి చేశామని చెప్పారు. పార్వతీపురం నియోజక వర్గానికి సంబంధించి 2,870 ఇళ్ళు మంజూరు కాగా ప్రస్తుతం 1,553 ఇళ్ళు నిర్మాణం పూర్తిచేయడం జరిగిందని వివరించారు. లబ్ధిదారులందరూ ఈ కొత్త ఇళ్లలో సుఖసంతోషాలతో ఉండాలని శాసనసభ్యులు ఆకాంక్షించారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తూ, అభివృద్ధి పథకాల ద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో సమాన అభివృద్ధి సాధించడానికి కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టితో అలోచించి ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తున్నారని చెప్పారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాల మేరకు ప్రతి పేదవానికి కూడు, గూడు ఉండాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా 340 మంది పట్టణ పేదల సంక్షేమం కోసం నిర్మించిన ఇళ్లకు గృహప్రవేశాలు చేయడం జరిగిందన్నారు. ఇళ్ళు మంజూరైన లబ్ధిదారులకు పత్రాలను జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలితో కలిసి శాసన సభ్యులు బోనెల విజయచంద్ర అందజేశారు.



జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ ఆర్థికంగా వెనకబడిన వర్గాల ప్రజలకు గృహాలను అందించేందుకు ఉద్దేశించబడిన పథకమే పియంఏవై 2.0 అని అన్నారు. పేదలకు సొంత ఇల్లును కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు ఈ పథకం ఒక అద్భుతమైన అవకాశమని ఆయన తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ఉండి ఇళ్ళు మంజూరు కానివాళ్లు ఉంటే దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ డైరెక్టర్ డి.శ్రీనివాసరావు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవిపట్నం మండలంలో పీఎం అవాస్ యోజన -2.0 గృహప్రవేశాలు

## పేదవారి స్వంత ఇంటి కలను సాకారం చేస్తున్న కూటమి ప్రభుత్వం... మండల అధ్యక్షులు గోళ్ల చంటిబాబు





దేవీపట్నం నవంబర్ 12(ఎల్లో సింగం ప్రతినిధి ):నియోజకవర్గంలోని దేవి పట్నం మండలం పుడిపల్లి పంచాయతీ అంగుళూరు గ్రామంలో మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఆధ్వర్యంలో బుధవారం పలు అభివృద్ధి పనులు,గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ
పేదవారికి సొంత ఇల్లు కల్పించడం కూటమి ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో సామాజిక న్యాయం, అభివృద్ధి రెండింటికీ ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం కృషి చేస్తోంది," అన్నారు.
గత 17 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు నిర్వహించడం ప్రభుత్వం సంకల్పబలానికి నిదర్శనం అని తెలిపారు.
"రాజకీయాలకు అతీతంగా పేదల సంక్షేమం కోసం పని చేయాలి. నిజమైన అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుంటుంది," అని స్పష్టం చేశారు. అన్న నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు

**లబ్ధిదారుల ఆనందం**

అంగుళూరు గ్రామానికి చెందిన వలల రామిరెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి అవాస్ యోజన సహాయంతో మా స్వంత ఇంటిని కట్టుకున్నాం. ఈ రోజు గృహప్రవేశం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది," అని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయ భాస్కర్ కీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జొన్నల రాంబాబు, పూడిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు రామకృష్ణ, బడిగుంట రాజారెడ్డి, సొసైటీ డైరెక్టర్ మడకం శ్రీనివాస్ దొర, చిరంజీవి,బాపన్న దొర, అరుణ, సింగరాజు, ఎస్టీ సెల్ అధ్యక్షులు సోది వెంకన్న దొర, జనసేన మండల అధ్యక్షులు చారపు రాయుడు, బిజెపి మండల అధ్యక్షుడు కారం రామన్న దొర, ఎంపీడీవో సాల్మన్ రాజు, ఎమ్మార్వో కే సత్యనారాయణ, వీఆర్వో సెక్రటరీ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు..

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గృహాలు లేని నిరుపేదలకు గృహాలు మంజూరు చేయడం జరిగింది..

## రంపచోడవరం శాసనసభ్యులు, లెజిస్టేటివ్ చైర్మన్ శ్రీమతి మిరియాల శిరీష దేవి





రంపచోడవరం ( ఎల్లో సింగం ప్రతినిధి):
మండలంలో చిన గెద్దాడ గ్రామంలో ముర్ల. జ్యోతి భర్త గంగిరెడ్డి పీఎం జన్మన్ పథకం, గ్రామీణ పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు మంజూరు చేసి గృహాలు పూర్తయిన వాటిని గృహప్రవేశాలకు రంపచోడవరం శాసన సభ్యురాలు శ్రీమతి మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ ముఖ్య అతిథులుగా హాజరై గృహప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం శాసన సభ్యురాలు, లెజిస్టేటివ్ చైర్మన్ శ్రీమతి మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి ప్రభుత్వం ఏజెన్సీలో గృహాలు లేని నిరుపేదలను గుర్తించి నిరుపేదలకు గృహాలు మంజూరు చేయడం జరిగిందని ఆమె అన్నారు. రంపచోడవరం డివిజన్లోని ఏడు మండలాల్లో 3344 మంజూరు చేసి పూర్తయిన గృహాలు ఈరోజు గృహప్రవేశాలు చేయడం చాలా గొప్ప సంతోషంగా ఉందని ఆమె అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గృహాలు లేని నిరుపేదలకు గృహాలు ఏర్పాటుకు పెద్దపీట వేయడం జరిగిందని ఆమె అన్నారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్వరణ్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీలో గృహాలు లేని నిరుపేదలను గుర్తించి గృహాలు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. పీఎం జన్మన్, గ్రామీణ పథకాల ద్వారా మంజూరైన గృహాలు పనులు వేగవంతంగా పూర్తిచేయాలని ఆయన అన్నారు. ఒక్కొక్క గృహానికి గ్రామీణ పథకం ద్వారా1,80,000 వేల రూపాయలు చొప్పున అదేవిధంగా పీఎం జన్మన్ పథకం ద్వారా రెండు లక్షల 39 వేల రూపాయలు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అదనముగా లక్ష రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఈ మంజూరైన లక్ష రూపాయలు లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గృహాలు లేని నిరుపేదలకు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ బోర్డ్ చైర్మన్ షేక్ సుభాని, తాసిల్దార్ పి. బాలాజీ, ఎంపీడీవో పి వి వి ఎస్ ప్రసాద్, గృహ నిర్మాణ సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ. రవికుమార్, డిప్యూటీ ఇంజనీర్ రామచంద్రమూర్తి, ఏఈ సత్యనారాయణ, ఎపీఎం గొర్లె. కిషోర్ స్థానిక నాయకులు స్వప్న కుమారి, ముర్ల అన్నవరం, అన్నిక అప్పారావు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు బూత్ కన్వీనర్ల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్

## పార్టీ భవిష్యత్ కోసం కష్టపడే వారికి ఎప్పుడు విలువ ఉంటుంది ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

## సౌలభ్యం కోసం పార్టీని వాడుకునే వాళ్లకు కఠిన శిక్ష తప్పదు



నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్
నందిగామ పట్టణం కాకాని నగర్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో నందిగామ పట్టణ మండలంలో గ్రామ, వార్డు, మండల, పట్టణ కమిటీ, క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జులు బూత్ కన్వీనర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం బహుళ ఉత్సాహంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "పార్టీలో పదవి దక్కడం కూడా గౌరవప్రదమైన అంశం" అని పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ %-% "అది చిన్నదా, పెద్దదా అనే తేడా లేకుండా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు తప్పకుండా దక్కుతుంది. మనబోతుల శ్రీరామ్ పార్టీ ప్రారంభ దశల నుండి నిబద్ధతతో, చెక్కుచెదరని విధంగా పనిచేస్తూ సుదీర్ఘ నిరీక్షణ అనంతరం రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎంపిక కావడం ఎంతో గర్వకారణం. ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు" అని తెలిపారు.
అదేవిధంగా "కోట్లలో మనకూ ఒక పదవి దక్కడం గౌరవప్రదమైన విషయం" అని పేర్కొంటూ, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పుల్లోనుండి బయటకు తీసుకువస్తూ అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ ఒక తాటిపై నడిపిస్తున్నారని, ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతన వన్నె చేకూరుతోందని అన్నారు.
ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వంటి సేవలను ప్రతి కార్యకర్త ప్రజల వద్దకు చేర్చాలని సూచించారు. "బూత్ కన్వీనర్లు, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జులు గ్రామ, మండల, పట్టణ స్థాయి నాయకులు పార్టీకి వెన్నెముకలు. ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా పని చేస్తే పార్టీ బలోపేతం అవుతుంది, ప్రజా విశ్వాసం మరింత బలపడుతుంది" అని అన్నారు.
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బొచ్చుల సుబ్రహ్మణ్యం బోసు, లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, మండల/పట్టణతెదేపా నేతలు, గ్రామ/వార్డు నేతలు, కూటమి నేతలు, టీడీపీ నాయకులు, మహిళా కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు బూత్ కన్వీనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కొత్తగా నియమితులైన బాధ్యులు పార్టీ పట్ల అంకితభావంతో పనిచేయాలని సంకల్పించారు.

# ప్రభుత్వం నిర్మించిన సామూహిక గృహాల ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

**-పేదోళ్ల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**-ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు మంజూరు చేపిస్తాం**

**-గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ**




సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ హయాంలో మొదలైన సామూహిక గృహాలకు మళ్లీ ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సామూహిక గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. సూళ్లూరుపేట నియోజకవర్గంలో మొత్తం 1487 గృహాలు మంజూరయ్యాయని బుధవారం స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతులమీదుగా మన్నారు పోలూరు నందు సామూహిక గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రతి పేదవాడి సొంత ఇంటి కల నెరవేరబోతుందని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. మిగిలిన గృహాలను కూడా పూర్తిస్థాయిలో పనులు పూర్తిచేసి ప్రతి పేదవాడికి అందజేస్తామని తెలిపారు. పై కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకుతో రమేష్, అధికార ప్రతినిధి సుధాకర్ రెడ్డి, మాధవ నాయుడు ఏజీ కిషోర్, పిడి శ్రీనివాసరావు, డిఇ దశయ్య, ఏఇ సత్యనారాయణ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రమాణ స్వీకారాలు



రంపచోడవరం అక్టోబర్ 12 (ఎల్లో సింగం ప్రతినిధి)

:కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మండలాలలోని నూతనంగా క్లస్టర్ బూత్ ఇంచార్జ్ లను నియమించిన సందర్భంగా వారికి పట్టాభిషేకం చేసే కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలోని సీతపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీలో తెలుగు తమ్ముళ్లు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి రంపచోడవరం తెలుగుదేశం పార్టీ శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి నియోజకవర్గ పరిశీలకులు కొల్లు బోయిన శ్రీనివాస్ యాదవ్ లు ముఖ్య అతిధులుగా పాల్గొననున్నారు.ఎమ్మెల్యే అధ్యక్షతన క్లస్టర్ బూత్ ఇన్చార్జిలకు ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొంటారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపారు.

# తిరుపతి నగరం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు

## అడ్డంకులను అదిగమించి ఆపరేషన్ స్వర్ణ ముందుకు తీసుకెళ్లుతున్నాం..

### వినాయక సాగర్ తరహాలో అవిలాల చెరువు అభివృద్ధి



తుడా (ఎల్లో సింగం)

తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుడా పైన నమ్మకంతో ఆపరేషన్ స్వర్ణ తమకుఅప్పగించారని.ఎన్ని అడ్డంకులు వచ్చినా హైడ్రా తరహాలో స్వర్ణముఖి నది ప్రక్షాళన ముందుకు వెళతామని చైర్మన్ దివాకర్ రెడ్డి స్పష్టం చేశారు.బుధవారం తుడా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తుడా చైర్మన్ మాట్లాడుతూ " స్వర్ణముఖి నది ఆక్రమణల తొలగింపు ప్రక్షాళనలో భాగంగా ఇప్పటికే డ్రోన్ సర్వే జరుగుతుందని తెలియజేశారు త్వరలో పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.ఎన్ని అడ్డంకులు వచ్చిన ఆపరేషన్ స్వర్ణ ముందుకు వెళు తుందని చెప్పారు. తిరుపతి నగరాన్ని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తుడా చైర్మన్ తెలిపారు.నగరంలోని అన్ని ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. శెట్టిపల్లి 68 ఎకరాలు తుడా అభివృద్ధి చేస్తుందని,సుమారు 48 నుండి 50 ఎకరాల భూమిలో 1800 ఇళ్లు నిర్మాణం చేస్తామని తెలిపారు, ఈ ప్రాజెక్ట్ ద్వారా దాదాపు 320 మంది రైతులకు లాటరీ పద్ధతిలో స్థలాల కేటాయింపు చేస్తామని, ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా ఈ ప్రక్రియ కొనసాగుతోందని ఆయన వివరించారు. అవిలాల చెరువు , శాశ్వత పరిష్కార దిశగా,వినాయక సాగర్ లా అవిలాల చెరువును అభివృద్ధి చేసి, తిరుపతిలో 70%-%80 తాగునీటి వనరులను సుస్థిరంగా తయారు చేస్తున్నారు. వానాకాలంలో తిరుపతి మునిగిపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, పేరూరు నుండి కాశీం కాలువ ద్వారా నీటి ప్రవాహం నియంత్రణతో అవిలాల చెరువులో నీటిని నిల్వ చేసే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఈ పనులు వేగంగాకొనసాగుతున్నాయి.అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ సబ్సిడీ సదుపాయాలు కూడా అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వం పట్ల ప్రజలకు ఉన్న విశ్వాసం కారణంగా 5 కోట్ల మంది సంతోషంగా ఉన్నారని, ఈ అభివృద్ధి పయనాన్ని కొనసాగిస్తామని చైర్మన్ పేర్కొన్నారు.తుడా చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, అభివృద్ధి మరియు ప్రజా సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. గరుడా వారధి పైన ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా, మున్సిపల్ అధికారులతో మాట్లాడి అల్యూమినియం రైలింగ్ల ఏర్పాటు చేపడుతున్నాం అని తెలిపారు.పర్యాటక రంగం విస్తరణ,2019 నుండి 2024 వరకు అభివృద్ధి నిలిచిపోయినా, కేవలం 18 నెలల్లో తిరుపతిలో పలు మార్పులు చోటుచేసుకున్నాయి. మరియట్, లెమన్ ట్రీ వంటి స్టార్ హెూటళ్లు ప్రారంభం అయ్యాయని, నోవోటెల్, పార్క్, పోస్ట్‌కార్డ్ హెూటల్ వంటి ప్రాజెక్టులు ప్రారంభంకానున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమాల ద్వారా పర్యాటకాన్ని పెంచి, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తిరుపతిని మరింత అందంగా, సుస్థిరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తుడా చైర్మన్ తెలిపారు.

# ప్రజల వినతులను వెంటనే పరిష్కరించండి

**-అధికారులకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి గారి ఆదేశం,,,**




నంద్యాల జిల్లా, నవంబర్, 12, (ఎల్లో సింగం ప్రతినిధి )

ప్రజల నుంచి వచ్చే వినతులను పరిష్కరించి, బాధితులకు న్యాయం చేయాలని.. రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారు, అధికారులను ఆదేశించారు. ఈరోజు బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదికలో.. ప్రజల నుంచి పలు అర్జీలను స్వీకరించారు. చట్టబద్ధమైన సమస్యలను, తక్షణమే అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించారు. క్షేత్రస్థాయి మౌలిక సదుపాయాల కల్పన గురించిన సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని, మంత్రి గారు అధికారులను ఆదేశించారు. తమతో మంత్రిగారు వ్యవహరించిన సానుకూల స్పందనతో, జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజలతోపాటు, కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు...

# స్వర్ణముఖి నది పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన తుడా చైర్మన్






తిరుపతి నవంబర్ 12 ( ఎల్లో సింగం)

స్వర్ణముఖి నదీ పరివాహక ప్రాంత ఉమ్మడి సర్వే అవగాహన కార్యక్రమం పై సమీక్ష నిర్వహించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ఆపరేషన్ స్వర్ణ లో భాగంగా సర్ణముఖి నదిని సమగ్ర ప్రక్షాళన చేపట్టిన విషయం తెలిసిందే.అందులో భాగంగా సర్ణముఖి నదీ పరివాహక ప్రాంతంలో సమగ్ర సర్వే నిర్వహించాలని తుడా, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో తుడా కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా తిరుపతి రూరల్ మండలంలోనిచిగురువాడ,వేదాంతపురం, తిరుచానూరు స్వర్ణముఖి పరివాహక ప్రాంతంలో సర్వే నిర్వహించి, ఆక్రమణలను గుర్తించామనితెలిపారు.రెవెన్యూ,తుడా, ఇరిగేషన్ అధికారులు తో సమన్వయం చేసుకుని సర్వే పారదర్శకం గా నిర్వహించాలని తెలిపారు.నిర్దేశిత సమయంలో స్వర్ణముఖి నది సరిహద్దులు నిర్ణయించే ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి అర్బన్ ఆర్డీవో టి రామ్మోహన్, తుడా సెక్రటరీ డాఎం శ్రీకాంత్ బాబు, సర్వే డిపార్ట్మెంట్ ఏడి అరుణకుమార్,తిరుపతి ఇరిగేషన్ అధికారులు వెంకటేశ్వర ప్రసాద్, శివ రెడ్డి, తుడా అధికారులు, తుడా,తిరుపతి అర్బన్, రూరల్,చంద్రగిరి, ఏర్పేడు, మరియు శ్రీకాళహస్తి మండల తహశీల్దార్లు,మండల సర్వేయర్లు, సంబంధిత శాఖాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 60 వ డివిజన్లో ఇందిరమ్మ ఇల్లు మంజూరు

**శంకుస్థాపనకు విచ్చేసిన. సిపిఐ కొత్తగూడెం పట్టణ నాయకులు జడల ప్రకాష్, బేతా అనంతలక్ష్మి, కొచ్చర్ల రాకేష్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం పట్టణంలోని మున్సిపల్ పాత 36 వార్డ్, కొత్త మున్సిపల్ కార్పొరేషన్ 60 వ డివిజన్ లో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుల ఇంటి నిర్మాణం శంకుస్థాపనక కు ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ కొత్తగూడెం పట్టణ నాయకులు 60 వ డివిజన్ శాఖ కార్యదర్శి జడల ప్రకాష్ ,60 వ డివిజన్ కార్యదర్శి బేతా అనంత లక్ష్మి 60 వ డివిజన్ సహాయ కార్యదర్శి జడల గౌతమ్, 58 వ డివిజన్ కార్యదర్శి కొచ్చర్ల రాకేష్ కాంత్ ,బత్తుల రవి తదితరులు.

# రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్నఇంటి స్థలాలు

**చంద్రగిరి నవంబర్,12(ఎల్లో సింగం)**
ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా 3,00,192 ఇళ్లు మంజూరు.అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం దేవగుడిపల్లిలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా నిర్మించిన ఇళ్లను ప్రారంభించి.లబ్ధిదారులకు పంపిణీ చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

చంద్రగిరి మండలం పరిధిలోని తొండవాడ ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఇద్దరికి మంజూరు అయిన ఇళు ్ల.కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది పులివర్తి సుధా రెడ్డి గత వైసిపి ప్రభుత్వం మిమ్మల్ని ఎంతలా మోసం చేసిందో ప్రతి ఒక్కరికి తెలుసు.

ప్రజా సమస్యలు వీడి కుటుంబ పరిపాలన కొనసాగించి.ధనార్జనే ధ్యేయంగా చెవిరెడ్డి పాలన కొనసాగింది.పులివర్తి నాని ఎమ్మెల్యేగా గెలుపొంది కళ్లకు కనిపించే అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు.ముందుగా చంద్రగిరి మండలం పరిధిలోని తొండవాడ ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీకి విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి





ఘన స్వాగతం పలికిన మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు.చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా 9902 ఇండ్లను మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం.గత వైసిపి ప్రభుత్వంలో ఈ కాలనీలో 1020 మాత్రమే నిర్మాణదశలో ఉండేవి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ పథకం ద్వారా పూర్తయిన ఇండ్లు 5472 నిర్మాణంలో 4430 ఉన్నాయి.ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో తొండవాడ ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో మంజూరు అయిన ఇండ్లను స్థానిక నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేసి లబ్ధిదారులకు పంపిణీ చేసిన పులివర్తి సుధా రెడ్డి.రాష్ట్రంలో ఇళ్లు లేనివారికి పక్కా ఇళ్లు మంజూరు చేయాలని ముఖ్యఉద్దేశంతో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఇళ్లు మంజూరు.ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో 12 కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులు చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని.అనంతరం ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలోని సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్న పులివర్తి సుధా రెడ్డి.ప్రధానంగా వీధిలైట్లు లేవని తెలుసుకున్న సుధారెడ్డి పంచాయతీ కార్యదర్శి, విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి తక్షణం విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు.

చిన్న చిన్న సమస్యలను అధికారులతో మాట్లాడి త్వరితగతన పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చిన పులివర్తి సుధా రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు,కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గూడు లేని నిరుపేదలను గుర్తించండి

# సొంతింటి కలను సాకారం చేయండి

**-ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా పనిచేయండి**

**-అధికారులకు దిశా నిర్దేశం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**-లబ్ధిదారులకు ఇంటి తాళాలను అందజేసిన ఎంపీ, ఎమ్మెల్యేలు**

**చిత్తూరు (ఎల్లో సింగం)**
గూడు లేని నిరుపేదను గుర్తించి, వారి సొంతింటి కలను సాకారం చేయాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ జిల్లా యంత్రాంగానికి సూచించారు. అదే సమయంలో ప్రభుత్వ ఆశయానికనుగుణంగా పనిచేసి ,కూటమి సర్కార్ ప్రతిష్టను పెంచాలని తెలియజేశారు.రాష్ట్రంలో పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ కూటమి ప్రభుత్వం కీలక ఘట్టానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, అధికారంలోకి వచ్చిన 17 నెలల వ్యవధిలోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద 3 లక్షలకు పైగా ఇళ్లను నిర్మించిన విషయం విదితమే.బుధవారం సామూహిక గృహ ప్రవేశాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చంద్రబాబు అన్నమయ్య జిల్లా నుంచి వర్చువల్ విధానంలో లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా చిత్తూరు అర్బన్, తిమ్మసముద్రంలో నిర్వహించిన నూతన గృహాలకు సంబంధించి , లబ్ధిదారులకు తాళాలు అప్పజెప్పే కార్యక్రమానికి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,నగర మేయర్ కుమారి అముద, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు,చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలత తదితరులు హాజరై. లబ్ధిదారులకు స్వయంగా తాళాలను అందజేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో చిత్తూరుఎం.పి. దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడారు.నిరుపేదల కడగండ్లను తీర్చడమే కూటమి సర్కార్ లక్ష్యం అన్నారు. అధికారి యంత్రం కూడా ఆ దిశగా పనిచేయడం అభినందనీయమన్నారు. అర్హులైన నిరుపేదల సొంతింటి కలను సహకారం చేసే దిశగా తమ వంతు కృషి చేస్తామన్నారు. మరి



ముఖ్యంగా అధికారులు ప్రభుత్వ ఆశయాన్ని గుర్తించి, అందుకు అనుగుణంగా తమ కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించాలని వారు సూచించారు. అప్పుడే ప్రభుత్వ సంకల్పం నెరవేరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు టీడీపీ పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బాబు, కార్పోరేటర్ అశోక్, నగర టిడిపి అధ్యక్షుడు నరేష్, నాయకులు గోపాల కృష్ణ,,రాణెమ్మ, రాజశేఖర్ నాయుడు, కూటమి నాయకులు,కార్యకర్తలు, జిల్లా హౌసింగ్ శాఖ అధికారులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లాలో టిడిపి పార్టీ కార్యాలయం లేకపోవడం గమనార్ధం

## యాదవ్ సంగం ఛైర్మన్ గొల్ల నరసింహ యాదవ్

**తిరుపతి (ఎల్లో సింగం)**
43 సంవత్సరాలుగా ప్రజాసేవలో ఉన్న తెలుగుదేశం పార్టీ తిరుపతిలో కార్యాలయాన్ని నిర్మించుకొనుటకు ప్రభుత్వ స్థలము చట్టబద్ధంగా కేటాయించడంతో ఓర్వ లేకున్నా జగన్ రెడ్డిగొల్ల నరసింహ యాదవ్ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ %ఢ% అభివృద్ధి సంస్థ ఛైర్మన్ తిరుపతి ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశంలో నరసింహ యాదవ్ మాట్లాడుతూ తిరుపతిలో 43 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ ప్రజలకు సేవ చేస్తున్న పార్టీ కార్యాలయాన్ని నిర్మించుకొనుటకు స్థలాన్ని కేటాయించడాన్ని ఓర్వలేక జగన్ రెడ్డి తన సాక్షి పత్రికలో తప్పుడు కథనాలు రాస్తున్నాడు ఇదే జగన్మోహన్ రెడ్డి పార్టీ పెట్టి పట్టుమని పదేళ్లు కాకుండానే ప్రతి జిల్లాల్లో కూడా రాజభవనాలు నిర్మించినట్లు పార్టీ కార్యాలయాలను నిర్మించాడు కానీ తెలుగుదేశం పార్టీ 43 ఏళ్ల నుంచి ప్రజాసేవలో ఉన్నా కూడా ఇంతవరకు తిరుపతిలో పార్టీ కార్యాలయం లేకపోవడం గమనార్ధం కనుక ఇది చట్టబద్ధంగా ప్రజలకు సేవ చేసేందుకు ఈ పార్టీ కార్యాలయం ఉపయోగపడుతుందని ప్రభుత్వం చట్టబద్ధతతో స్థలం కేటాయించడం జరిగింది.వైసీపీ ఆరోపణలు అవాస్తవం నరసింహ యాదవ్ టిడిపి కార్యాలయానికి కేటాయించిన స్థలం సంబంధించి వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. నరసింహ యాదవ్ వెల్లడిస్తూ, టిడిపి పార్టీ కార్యాలయానికి కేటాయించిన స్థలాన్ని అన్ని నిబంధనలు, అనుమతులు పూర్తి చేసి మంజూరు చేశామని అన్నారు. ఆ స్థలం రైతుల సాగుభూమి కాదని, అది ముండ్ల చెట్లు మరియు పొదలతో నిండిన ప్రభుత్వ భూమి అని తెలిపారు. రైతుల భూమిని లాక్కుని పార్టీ కార్యాలయం కట్టుతున్నారనే ఆరోపణలు తప్పుడు ప్రచారమని ఖండిస్తూ, “ఆ స్థలం ప్రభుత్వానికి చెందినదని ఆర్డిఓ నిర్ధారించిన తర్వాతే క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. 11 ఆగస్టు 2025న పంచాయతీ అప్రూవల్ కూడా లభించింది” అని వివరించారు.

వైసీపీ నాయకులు తప్పు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడం తగదని హెచ్చరిస్తూ, “మేము చెట్ల మధ్యలో అక్రమంగా కట్టడాలు నిర్మించే సంస్కృతి కాదు. టిడిపి అధికారికంగా తిరుపతిలో 43 ఏళ్లుగా కార్యాలయం లేకుండా ఉంది. ప్రజలకు సేవలు అందించడానికి కొత్త కార్యాలయాన్ని నిర్మిస్తున్నాం” అని తెలిపారు. అలాగే, “మేము చంద్రగిరి కోటల మాదిరిగా కోటలు కట్టడం లేదు. మాకు కేటాయించిన స్థలం కూడా మీరు మీ పార్టీకి పొందిన విధంగానే



ప్రభుత్వ ఆమోదంతో లభించింది” అని గోల్ల నరసింహ యాదవ్ అన్నారు.

# ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులును లబ్ధిదారులుకుపంపిణీ చేసిన

## - పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ పేదలకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉన్న వాళ్లకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితులకు ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందజేస్తున్నారని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే విజయ్ చంద్ర గారిని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి,ఎమ్మెల్యే విజయచంద్ర గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎస్వీబీసీ నిర్వహణపై టిటిడి ఈవో సమీక్ష

తిరుపతి,(ఎల్లో సింగం)

శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులకు మరింత నాణ్యంగా ప్రసారాలు అందించేందుకు, ఉద్యోగులు ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వహించేందుకు, పాలన పారదర్శకంగా ఉండేలా, వ్యవస్థలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టినట్లు టిటిడి ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్ లో జరిగిన ఎస్వీబీసీ బోర్డు మీటింగ్ లో సంబంధిత అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఎస్వీబీసీలోని మానవ వనరులు, ఆర్థిక వ్యవహారాలు, ఉత్పత్తి, సరఫరా, నిల్వలు తదితర విభాగాల అంశాలను ఒకే సమగ్ర సాఫ్ట్ వేర్ వ్యవస్థలో సమన్వయం చేసేందుకు సంస్థ వనరుల సమగ్ర ప్రణాళికా వ్యవస్థను (ఎంటర్ ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్) తీసుకురావాలని సూచించారు. అంతేకాక, ఇప్పటి వరకు ఎస్వీబీసీలో ఫైల్స్ ను భౌతికంగా తీసుకువచ్చి రోజువారి, నెలవారీ కార్యక్రమాలకు సంబంధించి అనుమతులు తీసుకుంటున్నారని, ఇకపై తదితర అంశాలను ఈ - ఆఫీస్ ద్వారా నిర్వహించే ప్రక్రియను చేపట్టాలన్నారు. ఈ - ఆఫీస్ ద్వారా సాంకేతికత సేవలను సంస్థలో అమలు చేయడం



ద్వారా రికార్డులను పటిష్టంగా, వ్యవస్థలు నిర్మాణాత్మకంగా మార్చవచ్చన్నారు. ఎస్వీబీసీలో ఆర్థిక అంశాలను ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు ప్రభుత్వం నుండి లేదా అటానమస్ సంస్థ నుండి ప్రత్యేకంగా అకౌంట్స్ ఆఫీసర్ ను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీబీసీ ఇంఛార్జీ సీఈవోడి.ఫణికుమార్ నాయుడు, ఎఫ్ఏ అండ్ సీఏవో ఓ. బాలాజీ తదితర అధికారులు పాల్గొన్నారు.

# చిన్నారుల్లో న్యుమోనియా లక్షణాలు గుర్తించాలి

## డి.ఎమ్.హెచ్.ఓ డాక్టర్ భాస్కరరావు

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

పిల్లల్లో న్యూమోనియా లక్షణాలు గుర్తించి సకాలంలో తగు చికిత్స అందించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు సూచించారు. ప్రపంచ న్యుమోనియా దినం సందర్భంగా అవగాహన సదస్సును బంగారమ్మ కాలనీ 17వ వార్డులో బుధవారం నిర్వహించారు. డిఎంహెచ్ఓ,ప్రోగ్రాం అధికారులు కార్యక్రమంలో పాల్గొని బాలింతలు,పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వైద్య సిబ్బందికి సూచనలు చేశార. డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ చిన్నారుల్లో శ్వాస సంబంధిత సమస్యల్లో న్యూమోనియా ప్రాణాంతక మైనదని అవగాహన,ముందస్తు గుర్తింపుతో కాపాడుకోవచ్చని తెలియజేశారు.



వైద్యారోగ్యశాఖ ప్రవేశపెట్టిన శాన్స్ (%బాూాచీూ%) ప్రోగ్రాం ద్వారా వైద్య సిబ్బంది గృహ సందర్శనలు చేసి ఐదేళ్ల లోపు పిల్లల్లో నిమోనియా,ఇతర శ్వాస సంబంధిత లక్షణాలు గుర్తించి తగు చికిత్సను సకాలంలో అందించాలని సూచించారు. లక్షణాల్లో ముఖ్యంగా తీవ్రమైన దగ్గు,వేగంగా శ్వాస తీసుకోవడం,ఛాతి లోపలకు పోవడం,జ్వరం,త్రాగకపోడం,తినకపోవడం,మ ూర్ఛ ద్వారా గుర్తించవచ్చన్నారు. నిమోనియా నివారించదగినదనీ మొదటి ఆరు నెలలు బిడ్డకు తల్లిపాలు తప్పనిసరి,పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారం అందించాలని,పిసివి టీకా 6,14 వారాలు,9నెలల్లో తప్పనిసరిగా వేయించాలి,ఇళ్లలో వెంటిలేషన్ సరిగా ఉండేలా చూసుకోవాలని,బిడ్డను వెచ్చని బట్టతో కప్పి ఉంచడం మొదలగు జాగ్రత్తలు తీసుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డా వై.విజయ్ మోహన్,ప్రోగ్రాం అధికారులు డా టి. జగన్ మోహనరావు,డా. రఘుకుమార్,డా.సూర్య కౌశిక్, సూపర్వైజర్ పుష్ప, డెమో లు ,గిరిబాబు,ప్రసాద్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శీతాకాలంలో రుగ్మతలకు ఆయర్వేద,హెూమియోతో ఉపశమనం

## డా. హేమాక్షి, డా. సుశీల

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

శీతాకాలంలో సంభవించే పలు రుగ్మతలకు ఆయుర్వేదం,హెూమియో వైద్యంతో మెరుగైన ఫలితాలు ఉంటాయని ఆయుష్,హెూమియో వైద్యాధికారులు డాక్టర్ టి. హేమాక్షి, డా బి.సుశీల పేర్కొన్నారు. ఈ మేరకు చెల్లంనాయుడువలస గ్రామంలో ఉచిత ఆయుర్వేద,హెూమియో వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. దగ్గు, జలుబు, ఆయాసం, గొంతు నొప్పి, పంటి సమస్యలకు, చర్మరోగాలకు,గ్యాస్ట్రిక్, వాత సమస్యలకు శిబిరంలో తనిఖీలు నిర్వహించి మందులు అందజేశారు. ఔషధాలను వినియోగించే విధానాన్ని వారికి వివరించారు.ముఖ్యంగా చిత్రక హరితకి, లవంగది వాటి, కనకసవ , ఇరిమేధ తైలం,హరిద్ర ఖండ, అశ్వగంధ, బల,వాత హర తైలం లు ఔషదాలు ఇవ్వటం జరిగింది. 90 మందికి పైగా గ్రామస్తులు శిబిరాన్ని వినియోగించుకున్నారు. అనంతరం చిన్నారులు, వృద్ధులు పట్ల



చలికాలంలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ వాకాడ.పారినాయుడు, ఆయుష్ స్టాఫ్ వై.పద్మ పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం మున్సిపాలిటీలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్



కుప్పం నవంబర్ 12(ఎల్లోసింగం)

కుప్పం మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ మీద సచివాలయ సిబ్బందికి,డ్వాక్రా మహిళలకు, ఆర్ పి, సంఘమిత్రాలకు, ట్రైనింగ్ ప్రోగ్రామ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కుప్పం మున్సిపాలిటీనీ రాబోయే రోజుల్లో చెత్త లేకుండా చేసి పొల్యూషన్ కంట్రోల్ చేస్తూ,గ్రీన్ కుప్పంగా మార్చుతూ పర్యావరణాన్ని కాపాడుకుంటూ ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పం చైర్మన్ సెల్వరాజ్ క్లస్టర్ ఇంచార్జ్ కౌన్సిలర్ సోమశేఖర్ ,కౌన్సిలర్ సురేష్ , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు ,సచివాలయ సిబ్బంది,డ్వాక్రా మహిళల ,ఆర్ పి, సంఘమిత్రాల ,పాల్గొన్నారు.

# బిజెపి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలిగా

## యం. పుష్పరెడ్డి.



తిరుపతి,(ఎల్లో సింగం)

తిరుచానూరులో జరిగిన రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిషీధరాజు అభినందన సభలో తిరుపతి రూరల్ మండల మహిళా మోర్చా నూతన అధ్యక్షురాలు యం. పుష్పరెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, ఇతర నాయకులు హాజరయ్యారు. పుష్పరెడ్డి తన నియామకంపై పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, నిషీధరాజుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్ప మునిరామ్ రెడ్డి దంపతులను పలువురు నాయకులు అభినందిస్తూ, పార్టీ మరియు హిందూ ధర్మం కోసం చేస్తున్న వారి సేవలను ప్రశంసించారు.

# ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీలోకి

## తిరుపతి జిల్లా నుండి పి. లక్ష్మి, ఎం కవిత ఎన్నిక





తిరుపతి (ఎల్లో సింగం)

ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ ఐదవ రాష్ట్ర మహాసభలు అనకాపల్లి నందు జరిగినది. ఈ రాష్ట్ర మహాసభలలో 53 మందిని రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా జరుపుకోవడం జరిగినది. తిరుపతి జిల్లా నుండి రాష్ట్ర కమిటీకి శ్రీమతి పి లక్ష్మి మరియు శ్రీమతి ఎం కవిత ఎన్నుకోవడం జరిగినది ఈ రాష్ట్ర మహాసభలందు ఆశ వర్కర్స్ కు సంబంధించిన అనేక సమస్యల మీద తీర్మానాలు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి పరిష్కారం కొరకు సమర్పించడం జరిగినది .ఈ సమస్యలు సత్వరం పరిష్కారం కాకపోతే భవిష్యత్తు కార్యాచరణ మీద కూడా విస్తృతమైన చర్చలు జరిగినది .తిరుపతి జిల్లా నుండి ఇద్దరు రాష్ట్ర కమిటీకి ఎన్నుకున్నందుకు తిరుపతి జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలుపుతూ ఎన్నుకోబడిన వారికందరికీ కూడ అభినందనలు తెలుపుతున్నది.

# వైరా రింగురోడ్డు లో జరిగే ప్రమాదాలను నివారించాలి

## మాజీ.జిల్లా కో ఆప్టేడ్ సభ్యులు షేక్ లాల్ మహమ్మద్

ఖమ్మం జిల్లా ఎల్లో సింగం

వైరా మండలం లొ గల రింగ్ రోడ్డులో జరిగే ప్రమాదాలను సంబంధిత అధికారులు నివారించాలి గతంలో వైరా. ఆర్టీసీ. బస్టాండ్ నుండి వేరే మార్గాలకు వెళ్లే బస్సులు ఎటువైపు నుండి వెళ్లే బస్సులు అటు వెళ్ళేది. ఇప్పుడు కొత్తగా అన్ని డిపొల బస్సులు రింగ్ రోడ్డు నుండి తిరగటం వలన అక్కడ బస్సులు ఖమ్మం వైపు వెళ్ళేది భద్రాచలం సత్తుపల్లి ఇంకా ఇతర వైపు వెళ్ళవలసి బస్సులు ఎటువెళ్తాయో తెలియక వాహనదారులు అయోమయానికి గురవుతున్నారు. మరియు ప్రయాణకులు కూడా అన్ని బస్సులు ఖమ్మం వైపే వెళుతున్నందున ప్రయాణికులు కూడా అయోమయానికి గురవుతున్నారు.కావున పాత పద్ధతిలోనే. బస్సులను కొనసాగించి అలాగే రింగ్ రోడ్డు నందు కూడా గుంటలు లేకుండా చేసి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చేయాలని ప్రజల తరపున డిమాండ్ చేస్తున్నాము దీనిని ఎంత తొందరగా చేస్తే ప్రజలకు మేలు



జరుగుతుంది దీనిని పరిగణనకు తీసుకొని తొందరగా అందుబాటులోకి తెస్తారని వస్తారని.ఆశిస్తున్నాము

# గిడ్డంగుల సంస్థ గోడౌన్ నిర్మాణ పనులు పరిశీలన

## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.

ఖమ్మం జిల్లా ఎల్లో సింగం

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం కమాలాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గిడ్డంగుల సంస్థ గోడౌన్ నిర్మాణ పనులను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పరిశీలించారు.. నిర్మాణ పనుల గురించి కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి పనుల నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సూచించారు.. కార్యాలయం పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకుందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు..గోడౌన్ నిర్మాణం పూర్తి చేసి సకాలంలో అప్పగించాలన్నారు..ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,యస్.సి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..



# రేగా కాంతారావు కొత్తగూడెం మండల కమిటీ ప్రకటనను తీవ్రంగా ఖండిస్తున్నా బత్తుల మధుచంద్

## బి.ఆర్.ఎస్.వి.కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షుడు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం నియోజకవర్గంలో ఇటీవల జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పార్టీ మండల కమిటీలను ప్రకటించిన తీరు తీవ్రంగా ఖండిస్తున్నాను.నియోజకవర్గ ఇంచార్జీగా ఉన్న మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ని సంప్రదించకుండా, సమాచారం ఇవ్వకుండా కమిటీలు ఏర్పాటు చేయడం పార్టీ ఆచార వ్యవహారాలకు, క్రమశిక్షణకు విరుద్ధమని కొత్తగూడెం నియోజకవర్గ .బి.ఆర్.ఎస్ వి. అధ్యక్షుడు బత్తుల మధుచంద్ పేర్కొన్నారు.

“వనమా వెంకటేశ్వరరావు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పనిచేసి, నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన దురంధర నాయకుడు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఉన్న ప్రతి శిలా



పాలక%శీ% ఆయన కృషిని గుర్తు చేస్తుంది. ఇలాంటి మహానుభావుడిని సంప్రదించకుండా కమిటీలు ప్రకటించడం పార్టీ సంప్రదాయాలకు విరుద్ధం,” అని బత్తుల మధుచంద్ అన్నారు.

పార్టీ అధినేత కేసీఆర్ గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు మార్గదర్శకత్వంలో నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి వనమా నిరంతరం కృషి చేస్తున్నారని గుర్తు చేశారు.

“జిల్లా అధ్యక్షుడు తీసుకున్న ఈ నిర్ణయం పార్టీ శ్రేయస్సుకు విరుద్ధంగా ఉంటుంది. పార్టీ అధిష్ఠానం ఈ విషయంపై వెంటనే చర్య తీసుకొని స్పష్టత ఇవ్వాలి,” అని ఆయన స్పష్టం చేశారు.“పార్టీ ఐక్యతను కాపాడటమే ప్రతి నాయకుడి బాధ్యత. కొత్తగూడెం నియోజకవర్గ స్థాయిలో మీటింగ్ ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించాలి. లేకుంటే ఈ గందరగోళం రాబోయే స్థానిక ఎన్నికలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది,” అని బత్తుల మధుచంద్ గారు పేర్కొన్నారు.

# తిర్లాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పినపాక నియోజకవర్గం. బి టి పి ఎస్ ఉద్యోగుల ఆధ్వర్యంలో మణుగూరు మండలంలోని తిర్లాపురం పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం నాడు బి టి పి ఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. బి టి పి ఎస్ చీఫ్ ఇంజనీర్ భూక్య. బిచ్చన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముచటిస్తూ “బి టి పి ఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ టీం గత మూడు సంవత్సరాలుగా ప్రత్యేక చొరవతో పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తోందనీ అట్టి సేవా కార్యక్రమాలలో భాగంగా తిర్లాపురం ప్రాథమిక పాఠశాలలో సుమారు వందమంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేయడం అట్టి కార్యక్రమానికి తనను ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు విద్యార్థుల బాధ్యతను కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తు చేస్తూ “చదువును ఇష్టంగా చదువుకోవాలని , కష్టంగా



అనిపించుకోకూడదన్నారు. సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలనీ. మంచి చదువుతో తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలనీ ఆయన ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ టీం సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం



కుప్పం నవంబర్ 12(ఎల్లోసింగం)

కుప్పం మండలం మంకలదొడ్డి పంచాయతీ తెలుగు దేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, కడ కమిటీ సభ్యులు రామచంద్ర, మొదలి యార్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, నడుమురు సర్పంచ్ సంతోష్, రెస్కో డైరెక్టర్ మురళి, స్థానిక పార్టీ అధ్యక్షులు పూవి, యూనిట్ ఇంచార్జి పళని, కో యూనిట్ ఇంచార్జి కనకరాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు



విజయనగరం ఎల్లో సింగం న్యూస్

ప్రధానమంత్రి ఆవాస యోజన 1.0 పథకంలో భాగంగా నిర్మాణం పూర్తి చేసిన గృహాలను లబ్ధిదారులకు అప్పగించుట మరియు గృహప్రవేశం చేయుటలో భాగంగా విజయనగరం మండలం దుప్పాడ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు , శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు , రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్ పర్సన్ శ్రీమతి పాలవలస యశస్వి పాల్గొన్నారు. అనంతరం విజయనగరం పట్టణం 46వ డివిజన్ కనపాక గొల్లవీధి రామమందిరం ప్రాంతంలో ప్రధానమంత్రి ఆవాస యోజన 2.0 పథకంలో భాగంగా లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు .

# శ్రీరామిరెడ్డి మరణం బాధాకరం : యార్లగడ్డ



గన్నవరం, :ఎల్లో సింగం

నమ్మిన వారి కోసం కడవరకు పోరాడే మనస్తత్వం ఉన్న శ్రీరామరెడ్డి మృతి తనను తీవ్రంగా బాధించిందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. గన్నవరం మండలం వీరపనేనిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఉయ్యూరు శ్రీరామ్ రెడ్డి (94) మంగళవారం రాత్రి మృతిచెందగా, బుధవారం ఉదయం వీరపనేనిగూడెం గ్రామానికి చేరుకుని శ్రీరామ్ రెడ్డి మృదేహాన్ని సందర్శించిన యార్లగడ్డ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ రెడ్డితో తన గల అనుబంధాన్ని యార్లగడ్డ గుర్తు చేసుకున్నారు. శ్రీరామ్ రెడ్డి 2017 నుంచి తన వెంటే నడుస్తున్నారని యార్లగడ్డ తెలిపారు. పాలకేంద్ర అధ్యక్షుడుగా పనిచేస్తున్న శ్రీరామ్ రెడ్డి పదవి పోయినా బాధపడకుండా తనను ఎమ్మెల్యేగా చూడాలన్న ఏకైక లక్ష్యంతో తనతోపాటు పార్టీ మారారని యార్లగడ్డ పేర్కొన్నారు. గత 60 ఏళ్లుగా రాజకీయాల్లో చురుగ్గా ఉన్న ఆయన 92 ఏళ్ళ వయసులో తన కోసం పార్టీ మారి గత ఎన్నికల్లో తన గెలుపు కోసం కష్టపడి పని చేసిన శ్రీరామ్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. శ్రీరామ్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన యార్లగడ్డ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, నాదిండ్ల మోహన్, వెంకటకృష్ణ, టీడీపీ నాయకులు కాగితాల నాగరాజు, బసంత్, షేక్ అమీర్, పుల్లారెడ్డి, నరేంద్రారెడ్డి పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

ఇల్లందు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం కొత్తగూడెం విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గ, టేకులపల్లి ఇల్లందు మండల పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చేయాలని, రానున్న రోజుల్లో జరగబోయే జిల్లా ఎక్స్టెండెడ్ మీటింగ్ ను విజయవంతం చేయాలని, యూత్ కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీలు కసనబోయిన రామ్మూర్తి, గులాం మతిన్, పల్లి ప్రణయ్, ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఈసం లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీ తేజావత్ ఉమేష్, మండల అధ్యక్షులు పూనెం మధు, వాంకుడోత్ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు చిలువేరు చంద్రశేఖర్, పూనం వెంకటేష్, పోరండ్ల నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ చుంచుపల్లి -1 మండల అధ్యక్షులుగా ముత్యాల రాజేష్

## రేగా కాంతారావుకు ధన్యవాదాలు తెలిపిన చుంచుపల్లి -1 మండల అధ్యక్షులు ముత్యాల రాజేష్

భద్రాద్రి కొత్తగూడెంజిల్లా ఎల్లో సింగం

చుంచుపల్లి మండలంలో బి ఆర్ ఎస్ పార్టీకి కొత్త అధ్యక్షుడు %-%1 ముత్యాల రాజేష్ నియామకం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పార్టీ బూతు స్థాయి నుండి జిల్లా స్థాయివరకు పార్టీ నిర్మాణం వేగంగా కొనసాగుతోంది. మాటకారి, మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులెత్తిన ఈ సమయంలో, ప్రజాక్షేత్రంలో బీ ఆర్ ఎస్ కార్యకర్తలు సీనియర్ నాయకుల సమన్వయంతో ప్రజల పక్షాన నిలబడి ఆరోగ్య హామీలతో పాటు అనేక సమస్యలపై చైతన్య స్ఫూర్తిని పెంపొందిస్తున్నారు. ఈ క్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, పార్టీకి కమిటెడ్‌గా పనిచేసే నాయకుల అభిప్రాయం ప్రకారం చుంచుపల్లి %-%మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడిగా ముత్యాల రాజేష్ నియమితులయ్యారు. తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు ముత్యాల రాజేష్ తెలంగాణ జాతిపిత కేసీఆర్ కి, బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు కి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# నూరేళ్ల ముగింపు వేడుకను  ఉత్సాహ జరుపుకుందాం.

## ఖమ్మం కేంద్రంగా సిపిఐ శత వసంతాల భారీ బహిరంగ సభ.

**-40 దేశాల నుండి తరలిరానున్న ప్రతినిధులు.**

**-ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ.**

**-విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**-సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంత్ రావు.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాల్వంచ టౌన్ .ఖమ్మం కేంద్రంగా డిసెంబర్ 26న జరిగే సిపిఐ శత వసంతాల ఉత్సవ ముగింపు సభను ఉత్సాహభరితంగా జరుపుకుందామని, ఇందుకోసం కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు. పాల్వంచ పట్టణ పరిధిలోని విగలాంగుల కొలను లోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్లో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మున్నా లక్ష్మీ కుమారి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ, మండల, పట్టణల కార్యదర్శుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వతంత్రాని కంటే ముందే కాన్పూర్ లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) దేశ స్వతంత్ర సంగ్రామంలో తనదైన పాత్ర పోషించిందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి భారతదేశానికి విముక్తి కలిగించేందుకు ఎందరో కమ్యూనిస్టు యువకిశోరాలు తన ప్రాణాలను పణంగా పెట్టారని చెప్పారు. ఆనాటి నుండి నేటి వరకు పేదలు బడుగు బలహీన వర్గాలకు ఎర్రజెండా అండగా ఉందని. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి భారతదేశానికి విముక్తి కలిగించేందుకు ఎందరో కమ్యూనిస్టు యువకిశోరాలు తన ప్రాణాలను పణంగా పెట్టారని చెప్పారు. ఆనాటి నుండి నేటి వరకు పేదలు బడుగు బలహీన వర్గాలకు ఎర్రజెండా అండగా ఉందని. భారత గడ్డపై నూరేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని చెప్పారు. నిత్యం ప్రజలతో మమేకమై ఉన్న ఈ పార్టీ మరో వందేళ్లు కూడా మనగలదు అనడానికి ఎలాంటి సందేహం లేదని, ప్రజా క్షేత్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు చేసే పార్టీలను ఎన్నేళ్లవరకైనా ప్రజలు ఆదరిస్తారని, అందుకు సిపిఐ ఏ నిదర్శనం అన్నారు. ఖమ్మం కేంద్రంగా జరిగే శతవసంతాల ముగింపు సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు తరలిరానున్నారని, కవులు మేధావులు కళాకారులు ఈ వేడుకలో పాల్పంచు కుంటున్నారని చెప్పారు. ఈ జిల్లా నుండి 3000 మంది రెడ్ షర్ట్ వాలంటీర్లను కవాతు కోసం సిద్ధం చేస్తున్నాము అని, అందుకోసం జిల్లా వ్యాప్తంగా 10 కేంద్రాలలో శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తలిపారు. వేలాది మందితో నిర్వహించనున ఎర్ర కవాతుతో ఖమ్మం పట్టణం మరింత అరుణ వర్ణంగా మారనుందన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ వందేళ్ల ముగింపు సందర్భంగా సుమారు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ జరగనుందని చెప్పారు. కమ్యూనిస్టులకు కాలం చెల్లిందంటూ అవాకులు చెవాకులు పేలిన వారికి ఈ వేడుక చెంప పెట్టు కానుందాన్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా జీపుజాతాలు ప్రారంభంకానున్నాయని, సిపిఐ చరిత్ర, పోరాటాలను ప్రతి ఒక్కరికి తెలిపే విధంగా ఇంటింటి ప్రచారం, నిధి సమీకరణ సాగుతుందని తెలిపారు. ఈ ముగింపు సభ దేశ చరిత్రలోనే ఓ మైలురాయిగా నిలిచే విధంగా జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి లక్షలాదిగా ప్రజలను కదిలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు కే సారయ్య, సర్ రెడ్డి పుల్లారెడ్డి, రేసు ఎల్లయ్య చంద్రగిరి శ్రీనివాసరావు సాలిగంటి శ్రీనివాస్, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, భూక్య దాసురు, కమటం వెంకటేశ్వర్లు దేవరకొండ శంకర్ బంధం నాగయ్య మువ్వ వెంకటేశ్వర్లు తాతాజీ, మండల, పట్టణ కార్యదర్శులు ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

# డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్

## సీఎంపిఎఫ్ సింగరేణి.పెన్షనర్ల కొరకు

## ఐ.ఎన్.టి యు. సి.వైస్ ప్రెసిడెంట్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం టౌన్ .కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 లో భాగముగా దేశవ్యాప్తంగా అన్ని సంస్థల పెన్షనర్స్ లో "డిజిటల్ సాధికారత" పెంచాలనే ఉద్దేశం తో పెన్షనర్స్ అందరూ తమ ఆండ్రాయిడ్ మొబైల్ నుండే మొటైల్ అప్పికేషన్ ద్వారా సిఎంపిఎఫ్/ సిపిఆర్ఎంఎస్ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించేందుకు అవగాహన కల్పించేందుకు క్యాంపులను నిర్వహించవలసినదిగా ఆదేశించారు. దానికి అనుగుణంగా సింగరేణి సంస్థ కోల్ మైన్ ప్రావిడెంట్ ఫండ్ సంస్థల ఆధ్వర్యంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ లను నిర్వహించబోతున్నారుఅని ఇందులో భాగముగా కొత్తగూడెం ఏరియాలో తేదీ. 14.11.2025 నాడు ఉదయం 10.00 గం ఎం లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ ను ఆర్.సి.ఓ.ఏ క్లబ్, రుద్రంపూర్, కొత్తగూడెం ఏరియా నందు నిర్వహించడం జరుగుతుంది. కావున, సిఎంపిఎఫ్ పెన్షన్ పొందుతున్న సింగరేణి మాజీ ఉద్యోగులు మరియు సిపిఆర్ఎంఎస్ కార్డ్ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని,ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎం డి రజాక్ కొత్తగూడెం ఏరియా లోని సింగరేణి మాజీ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని ప్రకటనలో తెలిపారు.

# శాసనసభ్యులు కోరం కనకయ్య ని కలిసిన కొమరారం ప్రాంత రైతులు.

భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 12 (ఎల్లో సింగం ప్రతినిధి :



కొమరారంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గారికి రైతులు వినతి పత్రం అందజేత జిల్లా సంబంధిత అధికారులతో చరవాలని ద్వారా మాట్లాడి తక్షణమే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాల్సిందిగా ఎమ్మెల్యే గారు అధికారులకు ఆదేశం.యుద్ధ ప్రాతిపదికన ఎమ్మెల్యే గారి ఆదేశానుసారం రైతుల సౌకర్యార్థం రేపు ఉదయం కొమరారంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్న అధికారులునూతన మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను కొమరారంలి లో ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత రైతాంగం గౌరవ శాసనసభ్యులు గారిని కలిసి వినతి పత్రం అందచేయగా రైతుల కష్టం తెలిసినవాడిగా,రైతు బిడ్డగా తన కర్తవ్యం గా భావించి వెను వెంటనే లిసంబంధిత అధికారులతో చరవాణి లో మాట్లాడి లిరేపు ఉదయం కొమరారంలో కొనుగోలు కేంద్రం ను ఏర్పాటు చేయవల్సిందిగా అధికారులను ఆదేశించిన ఇల్లందు నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు శ్రీ కోరం కనకయ్య వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు పి ఏ సి ఎస్  చైర్మెన్ మెట్ల క్రిష్ణ,ఆత్మ కమిటి డైరెక్టర్ పుప్పాల ఉపేందర్,రైతులు ధారవత్ తారాచంద్,సుధాకర్,భుక్యి వెంకా,శంకర్ తదితరులు ఉన్నారు

# నవంబర్ 15న జరిగే ప్రత్యేక లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 12 (ఎల్లో సింగం ప్రతినిధి :



తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు, ఈనెల 15 న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని కోర్టులలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లో ఎన్ ఐ యాక్ట్ కేసులు, రాజీ కాదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ తగాదాలు, మోటార్ వాహనాల కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, టెలిఫోన్ కేసులు పరిష్కారంపై దృష్టి సారించి పెండింగ్ కేసుల పరిష్కారం లక్ష్యంగా ఈ అదాలత్ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషిచేయాలని న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ అధికారులకు సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులను కోరారు.

# ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు

## నూతన గృహప్రవేశలు ప్రారంభించిన శాసనసభ్యులు చిర్రి బాలరాజు

ఏలూరు జిల్లా ఎల్లో సింగం

12:రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అందరికీ ఇల్లు పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన మూడు లక్షల ఇళ్ల గృహప్రవేశ మహోత్సవంలో భాగంగా పోలవరం నియోజక వర్గం జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం గ్రామంలో నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రారంభించారు.తాటియాకులగూడెం గ్రామంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ మహోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే సంకల్పంతో అందరికీ ఇల్లు పథకాన్ని అమలు






చేస్తున్నదని తెలిపారు. ఈ పథకం ద్వారా వేలాది కుటుంబాలు సొంత గృహ స్వప్నాన్ని సాకారం చేసుకుంటున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుకు రవికుమార్, ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, తాటియాకులగూడెం సర్పంచ్ వనమ రాంబాబు, గ్రామ టిడిపి అధ్యక్షులు గంధం వెంకటేశ్వర, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపెల్లి సత్యనారాయణ రాజు, అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, కూటమి నాయకులు పద్దం వెంకటకృష్ణ, తమ్మన సాంబశివరావు, దుర్గారావు, బండారు అనిల్ కుమార్, పానుగంటి శ్రీనివాస్, కట్టుపల్లి రాజా, హౌసింగ్ అధికారులు, తహసిల్దార్, మిగతా శాఖాధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నివారణపై చైతన్యం కలిగి ఉండాలి

## యువత గంజాయికి దూరం ఉండాలి

**-జీవితంలో మంచి మార్గాన్ని ఎంచుకోవాలి**

**-గంజాయి స్మగ్లర్లు ఉంటే మాకు తెలియజేయండి**

**-గంజాయి మత్తులో ఎంజాయ్ చేయకండి**

**-వేదికపై ప్రసంగిస్తున్న భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

భద్రాచలం పట్టణం డబల్ బెడ్ రూమ్ కాలనీలో పట్టణ సీఐ నాగరాజు సారధ్యంలో డ్రగ్స్ పై చైతన్యం అనే అంశంపై ఏర్పాటు చేసిన పోలీసు బృందాల కళా ప్రదర్శనలో మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో ఎటువంటి గంజాయి రవాణా జరిగిన పోలీసు వారికి తెలియజేయాలని ఆయన కోరారు యువత గంజాయి మత్తులో ఎంజాయ్ చేయొద్దని బ్రతుకుని నరకం చేసుకోవద్దని ఆయన హితవు పలికారు యువతీ యువకులు ఉన్నత చదువులు చదివి గొప్పగా ఎదగాలని తల్లిదండ్రుల శ్రమను గుర్తించి చెడు వ్యసనాలకు బానిస కాకుండా జాగ్రత్త వహించాలని వారి శ్రమకు తగ్గ ఫలాన్ని అందించాలని విద్యార్థి దశ గొప్పదని క్రమశిక్షణగా చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ప్రతి ఒక్కరూ గంజాయి మహమ్మారికి దూరంగా ఉండి తమ జీవితాలను బంగారు భవిష్యత్తును పాడు చేసుకోకుండా ఉండాలని ఆయన పేర్కొన్నారు గంజాయి ఎవరన్నా స్మగ్లింగ్ చేస్తూ ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారిపైన కఠినమైన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు కళా ప్రదర్శనలో గంజాయి మత్తులో జీవితాలు ఎలా విచ్ఛిన్నం చేసుకున్నారు మనకు కళ్ళకు కట్టినట్లు పోలీస్ కళాబృందాలు వివరించాయని వారికి ప్రత్యేకమైన అభినందనలు తెలుపుతున్నానని అంతేకాకుండా ఈ కళావేదిక్కు సహకరించిన ప్రతి ఒక్కరికి నమస్కారాలు తెలియజేస్తున్నానని ఆయన వివరించారు ఈ గంజాయి డ్రగ్స్ మహమ్మారుల చైతన్య కళా ప్రదర్శనలో పట్టణ పోలీస్ అధికారులు వివిధ కాలనీల మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ సాక్షి డిజిటల్ న్యూస్ భద్రాచలం రిపోర్టర్ గడ్డం సుధాకర్ రావు ఎమ్మార్పీఎస్



మాజీ సీనియర్ నాయకులు అలవాల రాజా మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టా శ్రీనివాసరావు వాల్మీకి ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాద బాధితుడికి శాలివాహన సంఘం అండ

### -కొత్త మంగంపేటలో నాగయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం - భరోసా కల్పించిన సంఘ సభ్యులు



చిట్వేల్, నవంబర్ 12: ఎల్లో సింగం ప్రతినిధి

అన్నమయ్య జిల్లా, ఓబులవారిపల్లి మండలం, కొత్త మంగంపేట గ్రామంలో ప్రమాదానికి గురై ఇబ్బందులు పడుతున్న ఒక నిరుపేద కుటుంబానికి శాలివాహన సంఘం మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచింది.

**-ప్రమాద వివరాలు:**

గ్రామానికి చెందిన గొట్టం నాగయ్య అనే వ్యక్తి గత పది రోజుల క్రితం రేషన్ బియ్యం కోసం వెళ్లి తిరిగి వస్తుండగా, ప్రమాదవశాత్తు కాలు జారి పడ్డాడు. ఈ ఘటనలో అతనికి ఎముక విరిగింది . దీంతో నాగయ్య కుటుంబం వైద్య చికిత్స కోసం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంది.

**-సంఘం భరోసా:**

ఈ విషయం తెలుసుకున్న స్థానిక శాలివాహన సంఘం సభ్యులు తక్షణమే స్పందించారు. సంఘం నాయకులు మరియు సభ్యులు కలిసి నాగయ్య ఇంటికి వెళ్లి, వారికి ఆర్థిక సహాయం అందించారు."కష్టాల్లో ఉన్నప్పుడు మేము మీకు అండగా ఉంటాము. ధైర్యం కోల్పోవద్దు," అని భరోసా కల్పించారు. సంఘం చేసిన ఈ సహాయం పట్ల నాగయ్య కుటుంబ సభ్యులు మరియు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కష్టాల్లో ఉన్న తమ సాటి వ్యక్తికి ఆపన్న హస్తం అందించిన శాలివాహన సంఘం సేవానిరతిని గ్రామస్తులు ప్రశంసించారు.

# భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు విజయవంతం చేయాలి

## ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఐ.టీ.డీ.ఏ. సహాయ ప్రాజెక్టు అధికారి. డేవిడ్ రాజ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

భద్రాచలం టౌన్ .రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నందున ఇట్టి కార్యక్రమానికి.తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్లతో పాటు జిల్లా అధికారులు, వివిధ ఆదివాసి సంఘాల ప్రతినిధులు పాల్గొనే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి జయప్రదం అయ్యే విధంగా సంబంధిత ఐటీడీఏ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. బుధవారం నాడు ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఆదేశాల మేరకు ఈ నెల 15న జరిగే భగవాన్ బిర్సా ముండా జయంతి ఉత్సవాల కార్యక్రమం సందర్భంగా ఏర్పాట్లపై ఆయన ఐటీడీఏ యూనిట్ అధికారులతో కలిసి ఐ టి డి ఎ ప్రాంగణంలోని ఆదివాసి గిరిజన భవనమును పరిశీలించిన అనంతరం తన చాంబర్లో యూనిట్ అధికారులతో జయంతి సందర్భంగా ముందస్తు ఏర్పాట్లు ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండ జయంతి కార్యక్రమానికి వచ్చే ప్రముఖులకు ఆదివాసి గిరిజనుల సాంప్రదాయ ప్రకారము ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు, ఆదివాసి వంటకాలతో వారిని ఆనందింప చేసే విధంగా కార్యక్రమాలు ఏర్పాట్లు చేయాలని అన్నారు. వచ్చే అతిధులకు మనమిచ్చే ఆతిథ్యంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. బిర్సా ముండ జయంతి నాడు ఆదివాసి గిరిజన సంఘాలు మరియు విద్యార్థిని విద్యార్థులచే ఘనంగా



స్వాగతం పలికి మహనీయులకు శ్రద్ధాంజలి ఘటించి, సాంప్రదాయానికి సంబంధించిన సాంస్కృతిక నృత్యాలు ఏర్పాటు చేసి కనువిందుగా జరిగేలా ఏర్పాట్లు చేస్తూ ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, ఎం ఎస్ ఎం ఈ యూనిట్ గిరిజన మహిళల వివిధ రకాల ప్రొడక్ట్స్ సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.సంబంధిత అధికారులు వారికి అప్పగించిన పనులను సక్రమంగా నిర్వహించి బిర్సా ముండ జయంతి ఉత్సవాలు విజయవంతంగా జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఎస్ ఓ భాస్కరన్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధు, డిఎం జీసీసీ సమ్మయ్య, ఐటీడీఏ పరిపాలన అధికారి రాంబాబు, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఏపీఓ పవర్ వేణు, డిఇ హరీష్, జేడియం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్నని పరామర్శించిన కొత్వాల.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాల్వంచ : పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్ తల్లి,కొండం వెంకమ్మ ఇటీవల మరణించారు.పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో ఆమె కుమారుడు అయోధ్య బాబు గృహంలో ఆమె చిత్రపటానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు.ఆమె కుమారులు కొండం పుల్లయ్య, కొండం అర్జునరావు,కొండం వెంకన్న, కొండం అయోధ్య బాబు లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్,పైడిపల్లి మహేష్,గద్దల రమేష్,మాలోత్ నందా నాయక్,చౌగాని పాపారావు, వై వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలకు చిట్వేల్ విద్యార్థులు ఎంపిక

## పొద్దుటూరు జిల్లా స్థాయి పోటీల్లో ఎస్వీకే అకాడమీ విద్యార్థుల సత్తా - 6 బంగారు పతకాలు కైవసం





చిట్వేల్, నవంబర్ 12: ఎల్లో సింగం ప్రతినిధి

క్రీడా రంగంలో చిట్వేల్ పేరును నిలబెడుతూ, ఎస్.వి.కె. స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 8, 9 తేదీల్లో పొద్దుటూరులోని వై.ఎం.ఆర్. కాలనీ స్టేడియంలో జరిగిన క్యాడెట్, సబ్-జూనియర్ జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో అకాడమీ విద్యార్థులు అత్యద్భుత ప్రతిభ కనబరిచారు.

**-బంగారు పతకాలతో సత్తా**

ఎస్.వి.కె. స్పోర్ట్స్ అకాడమీకి చెందిన మొత్తం ఆరుగురు విద్యార్థులు ఈ పోటీల్లో బంగారు పతకాలు సాధించి, రాష్ట్రస్థాయికి అర్హత సాధించినట్లు కోచ్ శివాజీ తెలిపారు.బాలికలు బి. లోహిత, సుదీప, కుష్మిత బాలురు అనూజ్, గ్రీతేశ్వర్ రెడ్డి, ధవనేశ్వర్ రెడ్డి

**-సన్మాన కార్యక్రమం**

రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించేందుకు బుధవారం చిట్వేల్‌లోని ఎస్.వి.కె. స్పోర్ట్స్ అకాడమీలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా సోషల్ యాక్టివిస్ట్ గాడి ఇంతియాజ్ అహ్మద్, ప్రముఖ వైద్యుడు డాక్టర్ డి. చంద్రశేఖర్ మరియు సాయి వికాస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ టి. రెడ్డయ్య నాయుడు పాల్గొన్నారు.ముఖ్య అతిథుల చేతుల మీదుగా విజేతలకు బంగారు పతకాలు మరియు అభినందన సర్టిఫికెట్లను అందించి ఘనంగా సత్కరించారు.

**-కోచ్ శివాజీ కృతజ్ఞతలు**

కోచ్ శివాజీ ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతమైన చిట్వేల్ నుంచి విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనపై నమ్మకంతో పిల్లలను పంపిస్తున్న తల్లిదండ్రులకు, మొదటి నుంచి ప్రోత్సహిస్తున్న సీఐ వెంకటేశ్వర్లు అకాడమీ అభివృద్ధికి సహకరిస్తున్న గాడి ఇంతియాజ్ అహ్మద్ మరియు సాయి వికాస్ పాఠశాల టి. రెడ్డయ్య నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**-ఉద్యోగ అవకాశాలపై దృష్టి**

ముఖ్య అతిథులు మాట్లాడుతూ, చిట్వేల్‌లో టైక్వాండో అకాడమీని స్థాపించి అనతికాలంలోనే విద్యార్థులను రాష్ట్రస్థాయి వరకు తీసుకువెళ్లడానికి కృషిచేసిన శివాజీ మాస్టర్‌ను అభినందించారు."చదువులతో పాటు క్రీడలలో కూడా ప్రతి ఒక్కరూ రాణించాలి. క్రీడలు మానసిక వికాసానికే కాకుండా, ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు కూడా మెండుగా అందిస్తున్నాయి. రాష్ట్రస్థాయి నుండి జాతీయస్థాయి వరకు పిల్లలు ఎదగాలని" వారు ఆకాంక్షించారు.రాష్ట్రస్థాయి పోటీలు ఈ నెల 14, 15, 16 తేదీల్లో కాకినాడలో జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఫిట్‌నెస్ జిమ్ వ్యాయామకారులు కొరముట్ల నరసింహ, అలిశెట్టి పెంచలయ్య, చంద్రశేఖర్, ఓసూరయ్య మరియు అకాడమీ క్రీడాకారులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో బదిలీ వర్కర్ అనే డిసిగ్నేషన్‌ఉండకుండాఉండాలి

### జనరల్ అసిస్టెంట్ ట్రైనీ డిసిగ్నేషన్ కోసం కృషిచేస్తున్నాగుర్తింపు కార్మిక సంఘం

### ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్ వెల్లడి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
కొత్తగూడెం : గుర్తింపు సంఘం(ఏఐటీయుసి) ఒత్తిడివల్ల గడిచిన 2024 సంవత్సరంలో మైన్స్ మరియు డిపార్ట్మెంట్స్ నందు 190/240 మాస్టర్స్ పూర్తి చేసిన బదిలీవర్కర్లకు ఏరియా వారీగా జనరల్ అసిస్టెంట్ గా క్రమబద్ధీకరణ చేస్తూ వివరాలను యాజమాన్యం వెల్లడించిందని గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తెలిపారు.

రామగుండం-2: 299 మంది
భూపాలపల్లి: 252 మంది
శ్రీరాంపూర్: 236 మంది
రామగుండం-3 మరియు అడ్రియాల: 167 మంది
రామగుండం-1: 162 మంది
మందమర్రి: 65 మంది
కార్పోరేట్: 21 మంది
కొత్తగూడెం: 21 మంది
మణుగూరు: 18 మంది
బెల్లంపల్లి: 11 మంది
ఇల్లందు: 6 మంది

మొత్తం 1258 మంది బదిలీ వర్కర్లకు జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకరణ లెటర్లు ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

# జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక సందర్శన

### కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

**రోడ్డు ప్రమాదాలు మరియు సైబర్ నేరాలపై పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి.**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
కొత్తగూడెం.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలపై నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో లోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సీఐ శ్రీ లక్ష్మీ,ఎస్సై రవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కొణతాలపల్లిలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ, మహనీయుడి సేవలను స్మరించుకున్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.





వీరులపాడు
మండలంలో కొణతాలపల్లి గ్రామంలోని బీసీ కాలనీలో మంగళవారం నాడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు, కీర్తిశేషులు నందమూరి తారకరామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెదేపా నేతలు,కూటమినేతలు,కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. విగ్రహావిష్కరణ అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఎన్టీఆర్ . ఆయన రాజకీయ, సినీ రంగాల్లో చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు సామాజిక న్యాయం అందించడంలో ఎన్టీఆర్ పాలన మార్గదర్శకంగా నిలిచింది" అని పేర్కొన్నారు."ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం ద్వారా ఆయన సేవలను యువతకు పరిచయం చేయడం, ఆయన ఆశయాలను కొనసాగించడం మన బాధ్యత" అని అన్నారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజలలో ఉత్సాహాన్ని నింపింది. ఎన్టీఆర్ గారి విగ్రహం గ్రామానికి గౌరవాన్ని తీసుకురావడమే కాక, ఆయన సేవలను తరతరాలకు గుర్తు చేసే చిహ్నంగా నిలవనుంది. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు, కూటమి నేతలు అభిమానులు పార్టీ సానుభూతిపరులు స్థానిక ప్రజానికం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in